

ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చేయాలి

కాలనీ కమిటీ అధ్యక్షుడు పెరికారి శ్రీధర్‌రావు

నవతెలంగాణ-వరంగల్

భద్రకాళి పరిసర ప్రాంతాల్లోని కాలనీలు ప్రతి ఏటా వర్షాకాల నేపథ్యంలో భారీ వర్షాలు కురిస్తే నీట మునుగుతున్నాయని, కాలనీలు నీట మునగ కుండా శాశ్వత పరిష్కారం చేయాలని శ్రీఅభయాంజనేయస్వామి కాలనీ కమిటీ అధ్యక్షులు పెరికారి శ్రీధర్‌రావు అన్నారు. ఆదివారం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశాస్త్రీయంగా భద్రకాళి బండ్ నిర్మాణం చేయడం వల్లనే భద్రకాళి బండ్ పరిసర ప్రాంతాల్లోని పలు కాలనీలు ఎన్నడూ లేని విధంగా సుమారు నాలుగు ఏండ్ల నుండి కాలనీలు వరద ముంపుకు గురవుతున్నాయని అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ముంపు భయంతో కాలనీ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అనేకసార్లు వర్షాకాలం ముందే అధికారులకు, ప్రజాప్రతినిధులకు వరద ముంపుతో తమ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, శాశ్వత పరిష్కారం చేయాలని ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల తమ కాలనీలకు వరద ముప్పు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బొందివాగు వరద భద్రకాళి చెరువులోకి వెళ్లకుండా నేరుగా తమ కాలనీలోకి వస్తుందని, దీంతో మా కాలనీ ముంపునకు గురవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ముంపుకు గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఏ పునరావాస కేంద్రాల్లో తలదాచుకోవాలో అనే భయంతో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చేయకపోతే కాలనీవాసులమంతా కలిసి నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీఅభయాంజనేయస్వామి కాలనీ కమిటీ ప్రధాన కార్యదర్శి బోయినపల్లి దేవేందర్‌రావు, కోశాధికారి ఓమ ప్రకాష్, ఆర్గనైజ్ సెక్రెటరీ మరి రాజేశ్వరరావు, పిచ్చిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు అశోకవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



జలదిగ్బంధంలో గ్రామాలు

నీట మునిగిన పంటలు

కుంగిన జలగలంచ, తెగిన మొండాలతోగు

నిలిచిపోయిన రాకపోకలు

పరిశీలించిన ఎన్‌హెచ్, పోలీస్ అధికారులు

మేడారం, కొండపర్తి, తాడ్వాయి ప్రాంతాలలో నేలకొరిగిన వందల చెట్లు

నవతెలంగాణ-తాడ్వాయి

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు వంకలు పొంగిపడుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుకున్నడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేల ఎకరాల వరి పత్తి మొక్కజొన్న పంటలు నీట మునిగి నాశనమయ్యాయి. మును పెన్నడూ లేనివిధంగా వర్షాలు కురవడం చెరువులు వాగులు, వంకలు పొంగిపొర్లి నీరు వధాగా ప్రవహిస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. పస్రా టు తాడ్వాయి మధ్యలో గల మొండాలతోగు సగం వరకు కొట్టుకొని పోయి ప్రమాదకరంగా మారింది, జలగలంచ కుంగి కొంత భాగం కొట్టుకొని పోయింది. రాకపోకలు బందయ్యాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు మాత్రమే నడుస్తున్నాయి. బంధాల గ్రామంలో చెరువు గండిపడి పంట పొలాలు మొత్తం కొట్టుకొని పోయాయి. వాగులు వరదలు పొంగి ఇసుక మేటలు కొట్టి పొలాలు పూర్తిగా నాశనమయ్యాయి. ఎల్బాక, పడిగాపురం కొండపర్తి గ్రామాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి. రాత్రి నార్లపూర్ గ్రామం చుట్టూ నీరు చుట్టుముట్టాయి. పస్రా టు నాగపూర్ మేడారం వయా రోడ్డు పూర్తిగా జలదిగ్బంధంలో నిండిపోయింది. బాంబుల వొర్రే వద్ద మేడారం రహదారి పూర్తిగా జలమయంగా మారింది. రాకపోకలు పూర్తిగా బందయ్యాయి. నార్లాపూర్ లో కల్వల మహేష్ అనే ఇల్లు గోడలు కూలి ధ్వంసం అయ్యాయి. విద్యుత్ మాత్రం ఇప్పటివరకు కట్ కాకుండా నిరంతరాయంగా కొనసాగుతూ ఉంది. పస్రా టు తాడ్వాయి 163 వ జాతీయ రహదారి, పసర టు మేడారం ఆర్ అండ్ బి రోడ్ అంతరాయంగా ఉండడంతో పస్రావద్ద పోలీసులు వాహనాలను అధికారులు నిలిపివేశారు.

కాల్వపల్లి వాగులో కొట్టుకుపోయి వ్యక్తి మృతి

కాల్వపల్లి వెంగమాంబ బర్రదే కాల్వబడి వేగంగా ప్రవహిస్తుంది. పశువులు దాటి పోతుండడంతో కాల్వపల్లి గ్రామానికి చెందిన జర్రిపోతుల మల్లికార్జున్ (35) అనే స్థానికుడు పశువులు కొట్టుకొని రావడానికి వెళ్లి అందులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మృతుడికి భార్య భారతి తల్లిదండ్రులు ఉన్నారు. కాల్వపల్లి గ్రామం శోకసముద్రంగా మారింది.

కాటాపూర్‌లో పిడుగుపాటుకు గేదె మృతి

కాటాపూర్ గ్రామానికి చెందిన షకిల్ అనే రైతుకు చెందిన 40వేల రూపాయల విలువ చేసే పాడిగేదే మృతి చెందింది. రాత్రి కురిసిన భారీ వర్షానికి మెరుపులతో చలి పిడుగు పడింది. దీంతో మట్టుకు కట్టేసిన గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతు కోరారు.

వందల ఎకరాల్లో నేలకొరిగిన చెట్లు

భారీ వర్షం గాలులు వీచడంతో తాడువాయి-మేడారం కొండపర్తి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలమట్ట మయ్యాయి. రాత్రి కొండపర్తి గ్రామం చుట్టూ నీళ్లు కమ్ముకున్నాయి. అక్కడి ప్రజలు ఎస్సై, రెవెన్యూ అధి కారులకు సమాచారం అందించారు. కొద్ది సమయం తర్వాత నీరు క్రమంగా తగ్గింది.

నేడు విద్యా సంస్థలకు సెలవు

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

నవతెలంగాణ-ములుగు

భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2న (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

భారీ వర్షాల వల్ల 8రైళ్ల రద్దు..మరో 6రైళ్లు దారి మళ్లింపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా ఇంటికన్నె-కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ తెగిపోవడంతో కాజీపేట-విజయవాడ మార్గంలో 8 రైళ్లను రద్దు చేసి, మరో 6 రైళ్లను దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ఆదివారం వేకువజాము నుండి రైళ్లు ఈ మార్గంలో నిలిచిపోయాయి. సికింద్రాబాద్-హౌరా (12704), హైరా-సికింద్రాబాద్ (12703), సికింద్రాబాద్-త్రివేండ్రం సెంట్రల్ (17230), త్రివేండ్రం సెంట్రల్-సికింద్రాబాద్ (17229), మహబూబ్‌నగర్-విశాఖపట్నం (12862), లింగంపల్లి-ఛత్రపతి శివాజి ముంబాయి టర్మినల్ (17058), ఛత్రపతి శివాజి ముంబాయి టర్మినల్-లింగపల్లి (17057), కరీంనగర్-తిరుపతి (12762) రైళ్లను రద్దు చేశారు.

ఆరు రైళ్లు దారిమళ్లింపు

ట్రాక్‌ను పునరుద్ధరించే పనులు ఒకవైపు జరుగుతుండడడంతో ఆదివారం ఉదయం ఆరు రైళ్లను దారిమళ్లించారు. విశాఖ-నాందేడ్ (20811), విశాఖ-తిరుపతి (12739), తాంబరం-హైద్రాబాద్ (12759), దానాపూర్-బెంగుళూరు (03241), నిజాముద్దీన్-కన్యాకుమారి (12642), సిఎస్‌టి ముంబాయి-భువనేశ్వర్ (11019) దారిమళ్లించినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

45మంది ప్రయాణికులతో సహా.. భారీ వరదలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ప్రయాణికుల రోధన

సహాయక చర్యలు చేపట్టిన రెవెన్యూ, పోలీసులు అధికారులు

సహాయక చర్యలును పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి, కలెక్టర్, పోలీసు కమిషనర్

నెక్కొండ మండలంలో భారీ వర్షం భీభత్సం







నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలో శనివారం నుండి కురుసుకున్న భారీ వర్షం భీభత్సం సృష్టించింది. చెరువులు, కుంటలు నిండి పొంగిపోర్లి మత్తడ్లు పోయడంతో ఆయా గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శనివారం సాయంత్రం వరంగల్ నుంచి మహబూబాబాద్‌కు నెక్కొండ మీదుగా వెలుతున్న ఆర్టీసీ బస్సు వెంకటాపురం గ్రామశివారులోని వరద నీటిలో చిక్కుకుపోవడంతో చంటి బిడ్డలతో ప్రయాణికులు 45మంది బిక్కుబిక్కుమంటూ రాత్రంతా బస్సులో కాలం వెల్లదీసారు. ఉదయాన్నే సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్‌తో పాటు గ్రామస్థులు సహాయక చర్యలు చేపట్టి ఓ లారీ సాయంతో ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. దీంతో పయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే ప్రయాణికులను అధికారులు వెంకటాపురంలోని ప్రభుత్వ పాఠశాలకు తరలి తాగునీరు టీ, టిఫిన్ల అందించారు. ఆ తరువాత నెక్కొండలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలోని పునరావాస కేంద్రానికి మరో బస్సులో తరలించి భోజన సదుపాయం ఏర్పాట్లు చేసి అనంతరం ప్రయాణికులను వరంగల్, మహబూబాబాద్ ప్రాంతాలకు తరలించారు. బస్సులో ప్రయాణికులు వేములవాడ నుండి మహబూబాబాద్, కేసముద్రం, భద్రాచలం, మణుగూరు తదితర ప్రాంతాలకు వెళ్లే వారు ఉన్నారు.

సహాయక చర్యలను పర్యవేక్షించిన కలెక్టర్, ఎమ్మెల్యే దొంతి, పోలీసు కమిషనర్

నెక్కొండ మండలం వెంకటాపురం ఘటన సంబంధించి సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ సత్యశారద ఉదయాన్నే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. బాధిత ప్రయాణికులను సురక్షితంగా తరలిస్తున్న తీరును, పోలీసు, రెవెన్యూ యంత్రాంగం చేపట్టిన చర్యలను పరిశీలించి అభినందించారు. వెంకటాపురంలోని పాఠశాలకు చేరుకున్న ప్రయాణికులతో కలెక్టర్ మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రయాణికులందరిని సురక్షితంగా తమ ఇళ్లకు చేర్చే బాధ్యత తీసుకుంటామని ప్రయాణికులకు భరోసా కల్పించారు. పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నెక్కొండకు చేరుకున్న ప్రయాణికులకు అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రయాణికులను పునరావాస కేంద్రానికి తరలించగా వారికి కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ప్రయాణికులందరికి ఇళ్లకు చేర్చుతామని, భోజన వసతులు ఏర్పాట్లు చేసామని, పూర్తయ్యాక క్షేమంగా మహబూబాబాద్, వరంగల్ కేంద్రాలకు చేర్చుతామన్నారు.

వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝూ సైతం నెక్కొండలోని వరద ప్రవాహాన్ని పరిశీలించారు. నెక్కొండలోని పునరావాస కేంద్రంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పార్టీ నేతలు ప్రయాణికులకు భోజనం వడ్డించి సురక్షితంగా సాగనంపారు. నెక్కొండలో జిల్లాలోనే అత్యధికంగా 52.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. నెక్కొండలో సహాయక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ చెప్పారు. నెక్కొండ మండలంలో భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల శిధిలావస్థలో ఉన్న ఇళ్లు రెండు కూలిపోయినట్లు సమాచారం అందినట్లు తెలిపారు. సహాయక చర్యల్లో నెక్కొండ సీఐ మహేందర్, ఎస్సై మహేందర్, పోలీసు సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శి సదానందం, డిటీ రవి, ఆర్ఐ నరేందర్, ఆర్టీసీ డివిఎం మాణిక్యారావు, డిఎం శివప్రసాద్, భాను ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్లు, విఆర్ఏలు పాల్గొన్నారు.

వరదను గమనించి బస్సును ఒడ్డుకు తీసుకొచ్చి నిలిపా : బస్సు డ్రైవర్ శ్రీనివాస్

వరంగల్ నుంచి బస్సులో 45మంది ప్రయాణికులతో సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో బయలు దేరాం. నెక్కొండ మండలం వెంకటాపురంకు రాత్రి తొమ్మిది గంటల కొద్ది నిమిషాల్లో చేరుకునే వాళ్లం. అయితే గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో మొదటి లోలెవల్ కాజ్‌వేను దాటగా రెండో కాజ్‌వేను దాటేందుకు యత్నిస్తున్న క్రమంలో బస్సు భారీగా వరద తాకిడికి గురైంది. వెంటనే అప్రమత్తమై బస్సును వెనక్కి తీసుకువచ్చి సురక్షితంగా ఒడ్డున నిలిపేసా. ఓ వైపు వాన, చీకట్లో వరద, మరోవైపు ప్రయాణికుల రోధనలతో భయమేసింది. మేము బతికి బయట పడుతామని అనుకోలేదు. అధికా రులు, గ్రామస్తుల సాయంతో బయటపడాం.

ప్రకృతి విపత్తులో ప్రజలు స్వీయ రక్షణ పాటించాలి

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రతి మండలానికి ఐదుగురు అధికారులతో ఫ్లడ్ మానిటరింగ్ కమిటీ

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఏటూరు నాగారంలో కంట్రోల్ రూం ఏర్పాటు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆదివారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., ఎస్పీ శబరీష్‌లతో కలిసి గోవిందరావుపేట మండలంలోని గుండ్ల వాగు, జంపన్న వాగు వరద ప్రవాహాన్ని, తాడ్వాయి మండలంలోని మొండ్యాల తోగు, జలగలంచవాగు, మేడారం జంపన్న వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో 26సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయిందని, ముఖ్యంగా మేడారం-తాడ్వాయి రహదారిపై గాలి వాన బీభత్సానికి సుమారు 200చెట్లు ధ్వంసం అయ్యాయని తెలిపారు. మరికొన్ని చెట్లు రహదారికి అడ్డంగా పడిపోవడంతో రవాణాకు అంతరాయం ఏర్పడిందని వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో చెట్లను తొలగించి రవాణాను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ప్రతి మండలానికి ఫ్లడ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దానిలో స్థానిక తహసిల్దార్ ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎంపీడీవో, ఇతర అధికారులతో ఐదుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ స్థానిక గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వరద ప్రవాహాన్ని గుర్తించేందుకు స్థానికంగా ఒక అధికారిని వాగు, తొగుల మధ్య ఉంచమని ఇలాంటి ప్రమాదం వచ్చిన వెంటనే స్థానిక ప్రజలను కాపాడడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.జిల్లాలో నార్లాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిడుగు పడడంతో, కాలపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పశువుల కోసం వెళ్లి బురద గుంటలో చిక్కుకొని మత్యువాత పడ్డారని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య,డీఎస్పీ రవీందర్, తహసిల్దార్ రవిందర్, జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



వరంగల్ ఆర్టీసిలో బ్రీత్ అనలైజర్‌లతో హంగామా

తప్పుడు లెక్కలపై నిలదీసిన కార్మికులు

నిరసనలతో హల్చల్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో డ్రైవర్‌లకు బ్రీత్ అనలైజర్‌లతో మద్యం సేవించారా ? లేదా ? పరీక్షలు నిర్వహించడంలో తప్పుడు ప్రమాణాలు పాటించడంపై ఆర్టీసి కార్మికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం వరంగల్ 2 డిపోలో కార్మికులు నిరసనకు దిగారు. ఆర్టీసి డ్రైవర్లకు గత కొంతకాలంగా అధికారులు బ్రీత్ అనలైజర్‌లతో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఎండి యాకూబ్‌కు శనివారం పరీక్షిస్తే 138 వచ్చింది. యాకూబ్‌కు తాగుడు అలవాటు లేదని, దీంతో ఆర్టీసి అధికారులు ఉపయోగిస్తున్న బ్రీత్ అనలైజర్లపై అనుమానమొచ్చి వెంటనే హన్మకొండ పోలీసు స్టేషన్‌లో మళ్లీ బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించగా '0' వచ్చింది. ఆదివారం నరేందర్ అనే డ్రైవర్‌ను డిపోలో పరీక్షిస్తే 26గా నమోదైంది. వెంటనే హన్మకొండ పోలీసు స్టేషన్‌లకు వెళ్లి నరేందర్‌కు మళ్లీ బ్రీత్ అనలైజర్‌లతో పరీక్షిస్తే '0' రావడంపై ఆర్టీసి కార్మికులు ఆదివారం ఆర్టీసి అధికారులను నిలదీశారు. గత కొన్ని రోజులుగా వరంగల్ 2 డిపోలో ఈ వ్యవహారం నడుస్తుంది. మద్యం తాగని డ్రైవర్‌లకు బ్రీత్ అనలైజర్‌లలో తప్పుడు ప్రమాణాలను చూపించడంతో కార్మిక నాయకులు విస్మయం చెందారు. దీనిపై తేల్చుకోవడానికి సదరు డ్రైవర్లను హన్మకొండ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి మళ్లీ బ్రీత్ అనలైజర్‌లతో పరీక్షిస్తే అక్కడ మద్యం తాగలేదని '0' చూపెట్టడంతో ఆర్టీసి కార్మికులను తాగుబోతులుగా చిత్రీకరించి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించడానికి ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఉదయం అధికారుల వైఖరికి నిరసనగా ఆర్టీసి కార్మికులు మధ్యాహ్నం వరకు నిరసనకు దిగారు. ఇలాంటి చర్యలను ఆర్టీసి అధికారులు మానుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు.

గ్రేటర్ వరంగల్‌లో జోరు వాన

నగర రోడ్లన్నీ జలమయం

ముంపు ప్రాంతాల్లో జనజీవనం అతలాకుతలం

ఇంటికే పరిమితమైన ప్రజలు -నీట మునిగిన పలు కాలనీలు

37పునరావాస కేంద్రాలను సిద్ధం చేసిన అధికారులు

నవతెలంగాణ-వరంగల్

మూడ్రోజులు కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరంగల్ బల్దియా పరిధిలో రోడ్లన్నీ జల మయమయ్యాయి. పలు కాలనీలు నీట మునగాయి. ముంపు ప్రాంతాల్లోని ఇండ్లలోకి నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలిస్తున్నారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను తరలిస్తున్నారు.

గ్రేటర్ పరిధిలో 37 పునరావస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. వరంగల్ కాశిబుగ్గ సర్కిల్ పరిధిలో 22 పునరావాస కేంద్రాలు, హన్మకొండలో 15పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. 14వ డివిజన్‌లోని ఎస్సార్ నగర్, సాయిగణేష్ నగర్, సుందరయ్య నగర్, మధుర నగర్, లక్ష్మీగణపతి కాలనీ, ఆయా కాలనీల్లోని సుమారు 200మందిని శుభం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించి వారికి ఆహారం, తాగునీటి సౌకర్యం కల్పించారు. మధుర కాలనీలో ఓ ఇంటిలోకి భారీగా నీళ్లు చేరగా అందులో చిక్కుకుపోయిన గర్భిణిని ఆర్డీఎఫ్ సిబ్బంది బయటకు తీసుకొచ్చి సీకేఎం ఆస్పత్రికి 108 ద్వారా తరలించారు. బీరన్నకుంట, ఎస్ఎన్ నగర్, గిరిప్రసాద్ నగర్ ప్రజలు వరదలో చిక్కు కోవడంతో ప్రజలను ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో తాడు సాయంతో ప్రజలను బయటికి తీసుకువచ్చారు.

హనుమకొండ బట్టుపల్లి సమీపంలోని ఇందిరా కాలనీ, సాయిబాబా టెంపుల్, ఏషియన్‌మాల్ అంబేద్కర్ కాలనీలు నీట మునిగాయి. సుమారు 200 నుంచి 300మందిని సమీపంలోని పునరావాస కేంద్రం తరలించి అధికారులు ఆహారం, తాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు.

ఈదురు గాలులకు చెట్లు నేల మట్టం



భారీ వర్షాలకు తోడు ఈదురు గాలులు వీయడంతో వరంగల్ మహా నగర పలక సంస్థ పరిధిలో సుబేదారి, ఆరేపల్లి, కీర్తి నగర్, ఎన్టీఆర్ నగర్‌లలో చెట్లు విరిగిపడడంతో విషయం తెలుకున్న డీఆర్ఎఫ్ సిబ్బంది వెంటనే వాటిని తొలగించారు. 80ఫీట్ల రోడ్ కొత్తవాడ, వరంగల్ బస్టాండ్ కాశిబుగ్గ, తిలక్ రోడ్, లోతుకుంట, బట్టల బజార్, వరంగల్ చౌరస్తా, పోస్ట్ ఆఫీస్ అండర్ బ్రిడ్జ్, శివ నగర్ రోడ్లు జలమయం అయ్యాయి. పెద్ద కాల్వ పొంగిపొర్లడంతో నగరంలోని 32,33,39 డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, ఏకశిలా నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాలలోని ఇండ్లలోకి భారీగా నీళ్లు చేరాయి.

పలు కాలనీలు సందర్శించిన ప్రజాప్రతినిధులు

వరంగల్ నగరంలోని బీఆర్‌నగర్, బందావన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్, పద్మానగర్, సాయి గణేష్ కాలనీ, ఎస్ఆర్ నగర్,తదితర ప్రాంతాల్లో ఆదివారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. 11డివిజన్ పోతన నగర్‌లో హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్షేత్రస్థాయిలో పర్యటించారు. ముంపుకు గురైతే వెంటనే పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని ప్రజలకు సూచించారు. అధికారులు, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు కూడా అప్రమత్తంగా ఉంటూ బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

22 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశాం :కాశిబుగ్గ డిప్యూటీ కమిషనర్ కష్టారెడ్డి

వరంగల్ మహా నగర పాలక సంస్థ కాశిబుగ్గ సర్కిల్ పరిధిలో 22పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశాం. సుమారు 200మందికి ఆహార సదుపాయాలు ఏర్పాటు చేశాం. సుందరయ్యనగర్, ఎస్ఆర్‌నగర్, సాయి గణేష్ కాలనీ, మధుర నగర్ కాలనీల్లో నుంచి శుభం గార్డెన్ కేంద్రంలోకి బీరన్నకుంట, గిరిప్రసాద్‌నగర్, ఎస్ఎస్‌నగర్ వారిని సమీప పునరావస కేంద్రాల్లోకి పంపించాం. వారికి ఆహార సదుపాయాలు మంచినీటి వసతి కల్పిస్తున్నాం.

15 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం : కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్

హనుమకొండలో 15పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఇప్పటికీ అంబేద్కర్ నగర్, ఇందిరనగర్ కాలనీల్లోని ప్రజలను సమీపంలోని పునరావాస కేంద్రాలకు పంపించి సుమారు 300మందికి ఆహారం, తాగునీరు ఏర్పాటు చేశాం.





పొంగి పొర్లుతున్న వాగులు..చెరువుల అలుగులు..

పలు ప్రధాన రహదారులపై రాకపోకలు బంద్..

నవతెలంగాణ-నర్సంపేట

రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డివిజన్ లో వాగులు ఉధతంగా ప్రవహిస్తున్నాయి.. చెరువులు అలుగులు పడి పరవళ్లు తొక్కుతున్నాయి.. నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపూర్-కొత్తగూడ ప్రధాన రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి.. పలు గ్రామాలు జల దిగ్బంధంలో ఇరుక్కుపోయాయి. శనివారం, ఆదివారం రెండ్రోజుల పాటు వాహనాలు రాకపోకలు నిలిచిపోవడంతో ఈ మార్గాల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాకాల సరస్సు మత్తడి పరవళ్లు తొక్కుతోంది. మాధన్నపేట పెద్ద చెరువు, రంగయ్య చెరువు, కోపాకుల చెరువు వంటి ప్రధాన చెరువులు తోపాటు 320 చెరువు కుంటలు నిండుకున్నాయి. వాగుల పరివాహకంలోని పంటలు నీటమునిగాయి. ఇసుక మేటలు పేరుకుపోయి రైతులకు నష్టం వాటిల్లింది. భారీ వర్షాల కారణంగా జూన్ జీవనం స్తంభించిపోయింది. ఇండ్లు కూలిపోయి పలువురు నిరాశ్రయులయ్యారు. పట్టణంలోని మాధన్నపేట పెద్ద చెరువు మత్తడి 2 అడుగుల ఎత్తున ప్రవహించడంతో దిగువ భాగంలో ఉన్న ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులకు అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ముంపు బారక ముందే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని రెవిన్యూ, పోలీసు అధికారులు ప్రకటించారు. పట్టణంలో 10,11, 16, 6, 23 వార్డుల్లోని లోతట్టు ప్రాంతాలలో నిలిచిన నీటిని మున్సిపల్ ఛైర్పర్సన్ గుంటి రజనీ కిషన్, కౌన్సిలర్‌లు రాయిడి కీర్తి దుష్యంత్‌రెడ్డి, నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండీ.పాషా, మున్సిపల్ సిబ్బంది తొలగించే చర్యలు చేపట్టారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం సెప్టెంబర్ 02, 2024 www.navatelangana.com



అలుగు పోస్తున్న కటాక్షపూర్ చెరువు..

163వ జాతీయ రహదారిని మూసి వేసే అవకాశం.

మత్తడిని పరిశీలించిన మండల అధికారులు.

భారీ వర్షాలతో నిండుకుండలా మారిన చరువులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

నవతెలంగాణ -ఆత్మకూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఆత్మకూరు మండలంలోని చెరువులు నిండు కుండలా మారి వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చలి వాగు, జెర్రిపోతుల వాగు లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పెద్దాపురం, ఆత్మకూరు గ్రామాల్లో గల చెరువుల్లో జలకళను సంతరించుకున్నాయి. జాతీయ రహదారికి పక్కనే ఉన్న కటాక్ష పూర్ గ్రామంలో గల పెద్ద చెరువు మత్తడి పోస్తుండటంతో రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడబోతుంది. కావున పోలీస్, రెవెన్యూ అధికారులు కటాక్షపూర్ పెద్ద చెరువును 24 గంటల పర్యవేక్షణ చేయనున్నారు. శుక్రవారం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కటాక్షపూర్ పెద్ద చెరువు మత్తడి పోస్తుండటంతో శనివారం సాయంత్రం నుండి ఆత్మకూర్ సిఐ ఆర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ఏ సమయంలోనైనా మత్తడి అభివృద్ధి పెరిగే అవకాశాలు ఉన్నందున వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు. (విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు బయట తిరగొద్దని తెలిపారు. కటాక్షపూర్ పెద్ద చెరువు మత్తడి ఆదివారం సాయంత్రానికి పెరిగే అవకాశం ఉందని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. కటాక్షపూర్ మత్తడిని ఆదివారం ఉదయం స్థానిక ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, సిఐ ఆర్.సంతోష్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిలు పరిశీలించారు . వర్షం కారణంగా మత్తడి ఉధృతి పెరిగే అవకాశం ఉందని మత్తడి కి ఇరువైపులా బారి కేడ్లు ఏర్పాటు చేసి పోలీస్, రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని నీటి ప్రభావం తక్కువగా ఉన్న సమయంలోనే వెళ్లాలని ప్రవాహం పెరిగితే అనుమతించేది లేదని తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు మత్తడి నాలుగైదు ఫీట్ల ఎత్తులో వరద ప్రవహిస్తే జాతీయ రహదారిని పూర్తిగా మూసివేయడం జరుగుతుందని వారు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ

నల్లబ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-సుబేదారి:

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పెద్ద ఎత్తున ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ పెన్షన్ అనునది ఉద్యోగుల మానవ హక్కు అని దానికోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీ ఎన్ జీ ఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ , తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నామనేని జగన్ మోహన్ రావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, టీ ఎస్ యూటీ ఎఫ్ కార్యదర్శి పెండెం రాజు, ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తెలంగాణ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సర్వర్ హుస్సేన్, ఎస్టీయూ అధ్యక్షులు రాంబాబు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, టీపీటీఎఫ్ అధ్యక్షులు రఘుపతి, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు లింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, పోలీస్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మసూర్ హుస్సేన్, టి ఆర్ టీ ఎఫ్ అధ్యక్షులు రాజబాబు, ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, సదయ్య, పుల్లూరు వేణు గోపాల్, పనికెల రాజేష్,మాలకొండ రెడ్డి, శ్యాంసుందర్,కత్తి రమేష్,మోయిజ్,లక్ష్మి ప్రసాద్, శ్రీనివాస్, రాజమౌళి ,బింగి సురేష్, సుధాకర్ రెడ్డి, రాజేష్ ఖన్నా, రాజీవ్, అనూప్, పృథ్వి, శ్రీహరి, అశోక్,రాజు, కుమారస్వామి, సంజీవరెడ్డి, సత్యనారాయణ, రామంజనేయులు, రాజేశ్వర్ రెడ్డి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలు నేపథ్యంలో ఆదివారం ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ వరుణ్ రెడ్డి , 16 సర్కిళ్ల ఎస్ఈలు, 40 మంది డిఈ లతో మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు నేపథ్యంలో విద్యుత్ సరఫరా లో ఎక్కడ అంతరాయాలు లేకుండా చూడాలని సంబంధిత ఎస్ఈ లను ఆదేశించారు. నీట మునిగిన సబ్ స్టేషన్ ల వివరాలను తెలుసుకొని ప్రత్యామ్నాయ సరఫరా అందించాలని, సరఫరా స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విపత్తులో ముందుగా నష్టపోయే శాఖ విద్యుత్ శాఖ ఉంటుంది కాబట్టి సిబ్బంది అందరు 24/7 అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరా లేని చోట అందించాలని కోరారు .వాగులు , వంకలు పొంగి పొర్లుతున్నయని, చెట్లు విరిగి స్థంబాలు దెబ్బతిన్నచోట, ఇన్సులేటర్లు ఫెయిల్ అయిన వాటిని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలన్నారు.ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా గురించి క్షేత్రస్థాయిలో ఉన్న ఎన్పీడీసీఎల్ నలుగురు సీఈలు, 16మంది ఎస్ఈలు, 40 మంది డీఈ లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం కలిగిన చోట పునరుద్ధరణకు కలెక్టర్ పోలీస్ రెవెన్యూ జిల్లా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వరదల వల్ల నీట మునిగిన సబ్ స్టేషన్లు, పిడుగులు పడి దెబ్బతిన్న చోట మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా వాటి పరిధిలో ఉన్న గ్రామాలకు పక్క సబ్ స్టేషన్ నుంచి విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన 1912, 18004250028 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు ప్రజలనుంచి వచ్చిన సమస్యను పరిష్కరించడానికి కంట్రోల్ రూమ్ నుంచి నిత్యం పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు.

విద్యార్థులకు దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులే..

భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట:



విద్యార్థులకు దిశ నిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన కిసాన్ రైతు మండల అధ్యక్షులు మాదిరెడ్డి ప్రపంచరెడ్డి సోదరుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభ ఆదివారం హన్మకొండలోని ఎం టి ఆర్ గార్డెన్ లో జరుగగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి తమ ఉద్యోగానికే విరమణ ఉంటుందని, సమాజసేవకు విరమణ ఉండదని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఉపాధ్యాయునిగా గత 38 సంవత్సరాలుగా మహిపాల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహిపాల్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు చిందం రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా వర్షపాతం నమోదు అవుతున్న పరిస్థితుల్లో అన్ని ప్రాంతాల ప్రజలు మరీ ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యధిక వర్షపాతం నమోదైన గతంలో కంటే తక్కువ నష్టం వాటిల్లే పరిస్థితి రావడంలో మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి కనపడుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కురిసిన వర్షం వలన నగర ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు పలు కాలనీలలో ఎమ్మెల్యే నాయిని పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ గత పదేళ్ల పనికిమాలిన చర్యల వలన ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8నెలల్లోనే చాలా వరకు వరద ప్రభావిత ప్రాంతాలను అభివద్ధి చేశామని, నాయిం నగర్ బ్రిడ్జి ప్రారంభం కాగానే గోకుల్ నగర్, అంబేద్కర్ నగర్, గాంధీనగర్ లలో నాలా పనులు మొదలుపెడుతామన్నారు. ఇప్పటికే దాదాపు రూ. 5కోట్ల పై చిలుకు నిధులు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. వచ్చే వర్షాకాలం నాటికి వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ యంత్రంగా అంతకుడా ఎప్పటికప్పుడు పరిస్థితులపై పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. వచ్చే రెండు మూడు రోజులు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని,ప్రజలకు కావాల్సిన పునరావాస సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు, యువకులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలి

కటాక్షపూర్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ -ఆత్మకూరు

శనివారం నుండి కురుస్తున్న భారీ వర్షాలతో ఆత్మకూర్ మండలంలోని కటాక్ష పూర్ చెరువు మత్తడి పోస్తుండడంతో చెరువులోకి వరద నీరు భారీగా చేరి ఆదివారం ఉదయం నుంచి మత్తడి పోస్తుండటంతో ములుగు-వరంగల్ ప్రధాన రహదారి పై రాకపోకలు నిలిచిపోయే సూచనలు ఉన్నాయని అధికారులు తెలుపగా వెంటనే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం చెరువును సందర్శించారు. రాబోయే రెండు రోజులు భారీ స్థాయిలో వర్షాలు పడే అవకాశం ఉండడంతో చెరువు మత్తడి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఏ విధమైన నష్టం జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. మత్తడి కి ఇరువైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిరంతరం పరివేక్షించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఎమ్మార్వో జగన్మోహన్‌రెడ్డి, సిఐ ఆర్.సంతోష్ కుమార్, ఆర్ఐ



రవీందర్రావు, ఎస్సై పరమేశ్వర్, రాష్ట్ర నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, గన్నోజు శ్రీనివాస్ చారి, మాజీ ఎంపిపి మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి రాధిక రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్, మాజీ ఎంపీటీసీ వర్షం వరుణ్ గాంధీ, ఎండి చిరు (బాబు మియా) స్థానిక నాయకులు షేక్ ఇమామ్, మండ కుమార్ , ఖలీల్,షేక్ ఖాసిం, సయ్యద్ షరీఫ్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి, సీఎస్

వీడియోకాన్ఫరెన్స్ కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమీక్ష

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం వారు డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా



ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో ప్రవహిస్తున్న వాగులు ..చెరువుల్లోకి చేరుతున్న నీరు..



బాలవికాస వాటర్ ప్లాంట్ పరిసరాలలో నిలిచిన నీరు

నవతెలంగాణ-వేలేరు:

రెండురోజులగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వాగులు ప్రవహిస్తూ మండలవ్యాప్తంగా గ్రామాల్లోని చెరువుల్లోకి నీరు చేరుతుంది. చెరువులు నిండే అవకాశం ఉంది. "బాలవికాస వాటర్ ప్లాంట్ పరిసరాలలో నిలిచిన నీరు" మండల కేంద్రం వేలేరులో బాలవికాస నీటి శుద్ధీకరణ ప్లాంట్ ని తాగునీటి అవసరాలకు ఏర్పాటు చేసారు. చాలాసంవత్సరాలుగా ప్రజలు వినియోగించుకునేలా నిర్వాహకులు బాలవికాస నీటి శుద్ధీకరణ ప్లాంట్ ని నిర్వహిస్తున్నారు. నిత్యం బిజిగా ఉండే ఇట్టి ప్లాంట్‌లో వర్షాలవల్ల పరిసరాలలో వర్షం నీరు నిలిచిఉండడంతో ప్రజలు నీటిని క్యాన్లలో తీసుకొనివెళ్లే సమయంలో ఇబ్బంది పడుతున్న పరిస్థితినితిని గమనించిన ఎస్సై ఎ.సురేష్ నీరు నిలిచి ఉండకుండా నిర్వాహకులు, సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వర్షాల నేపథ్యంలోజాగ్రత్తలు పాటించాలి: ఎస్సై



గత రెండురోజులుగా తుఫాన్ ప్రాబల్యం వల్ల కురుస్తున్న వర్షాల దృష్ట్యా వేలేరు ఎస్సై ఎ.సురేష్ ప్రజలకు పలుసూచనలు చేసారు . ఈ సందర్భంగా ఆయన వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తడిసిన కరెంట్ స్థంబాలను, తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు, స్విచ్ బోర్డులను, విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదన్నారు. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయాలన్నారు. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలని, గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను తాకరాదన్నారు. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయాలన్నారు. వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్ కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెనని లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందని, కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయినచో సంబంధించిన విద్యుత్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

33 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.

నవతెలంగాణ - శాయంపేట

ఎప్పుడో 35 ఏళ్ల క్రితం పాఠాలు చదివి, చదువు ముగించుకొని వెళ్లిపోయిన మిత్రులందరూ ఆదివారం ఒకే వేదికగా కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత ఒక్కటిగా కలుసుకొని ఆదివారం ఎస్ వీ కే కే ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తమతో పాటు చదువుకొని అమరులైన విద్యార్థులకు, విద్యాబుద్ధులు బోధించి మరణించిన గురువులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థి దశలో తాము చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. తమకు తాము పరిచయ కార్యక్రమం కొనసాగించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు రవ్వ అంజయ్య, జిల్లెల్ల జనార్ధన్ రెడ్డి, కల్లెడ రఘుపతి రెడ్డి, వనం సదానందం, పార్వతీదేవి, యతిపతి సత్యనారాయణ, వెల్దండి సుదర్శన్, బక్కి సదానంద రావు, జి. చంద్రమౌళి, సముద్రాల భాషాచార్యులు, కాయిత శ్రీనివాస్ లను పూలమాలలు, శాలువ, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ కన్వీనర్ శాగంటి స్వామి, కో కన్వీనర్స్ బాసాని విద్యాసాగర్, కాశేశ్వరపు ఇందిర, కోశాధికారులు వైనాల కుమారస్వామి, చిట్టిరెడ్డి మంజుల, కోఆర్డినేటర్ కందగట్ల గణేష్, కూరాకుల రవి, కోమటి శేఖర్, సామల సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నిండుకుండలా చెరువులు...

నవతెలంగాణ-ఎల్కతుర్తి:



కురుస్తున్న భారీ వర్షాలకు, మండలంలోని చెరువులన్ని పూర్తిగా నిండుకుండలా తలపిస్తున్నాయి. చెరువులు మత్తళ్ల దుంకు తుండడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది. ఇందిరానగర్ గ్రామం చెందిన అంబాల మొగిలి ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. వరంగల్- కరీంనగర్ జాతీయ రహదారి 563పై న ఎల్కతుర్తి మండల కేంద్రం శివారు వద్ద రోడ్డుపై భారీగా వరద నీరు రావడం తో, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నాలాకు అడ్డుగా ఓ వెంచర్ నిర్వాహకులు గోడను నిర్మించడం, జాతీయ రహదారి నిర్మాణం సమయంలో వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కల్వర్టు నిర్మించకపోవడంతో, తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. తహసీల్దార్ జగత్ సింగ్, ఎస్సైగోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హిటాచీ సహాయంతో నాలాపై నిర్మించిన గోడను కూల్చేసి, వరద నీటిని మళ్లించి, వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న చెరువులు :

నవతెలంగాణ-ఐనవోలు



మండలం గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న చెరువులు. ఆదివారం పున్నేలు గ్రామంలో ఎల్లమ్మ చెరువు మత్తడి పోస్తుంది. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి రైతులతో ఆనందాలు పంచుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, ఏకలవ్య అధ్యక్షులు ఇల్లెందుల సారయ్య, సీనియర్ నాయకులు గన్నోజ రుక్మాచారి, అడప శంకర్ రావు, రాజు, అడుప నారాయణ, చాట్ల జంపయ్య, రాయపురం శీను, గండి సదానందం చట్ల గట్టయ్యలు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

3న ధర్నాను విజయవంతం చేయాలి

సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కె.లింగయ్య:

నవతెలంగాణ - ఐనవోలు



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం. ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణ విముక్తులను చేయాలని సీపీఐ(ఎం) ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాంకేతిక పేరుతో కాలయాపన చేయకుండా, అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేసి, తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాలో జిల్లా లోని రుణమాఫీ కాని రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-ఐనవోలు



గత మూడు రోజులుగా రాష్టం వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రజలను కోరారు. భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అందువలన ప్రజలు, రైతులు అత్యవసరం అయితేనే ఇంటి నుండి బయటకు రావాలని, విద్యుత్ స్తంభాలు తాకరాదు, చెట్ల కింద, శిధిలా భవనాల కింద లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదన్నారు. అత్యవసర సమయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇస్తే అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపడతారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎదైనా ఇబ్బందులు ఉంటే నా డైలీ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి కాల్ చేస్తే నా వ్యక్తిగత సహాయక సిబ్బంది మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయక చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తారని తెలిపారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉదయం నుంచి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. భారీ వర్షాల పరిస్థితిలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్పా బయటకు రావొద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.భారీ వర్షాల నేపథ్యంలో నాయిం నగర్ బ్రిడ్జి క్రింద నుంచి నీరు సజావుగా వెళ్తున్న తీరు పరిశీలించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అన్నదాతలకు కన్నీళ్లు మిగిల్చిన భారీ వర్షాలు

నేలమట్టమైన మొక్కొజన్న పంట

ప్రభుత్వం ఆదుకోవాలి..

రైతుల వేడుకోలు..

నవతెలంగాణ-ఆత్మకూరు.



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అక్కం పేట గ్రామంలోని రైతులు 30 ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నుండి కురుస్తున్న భారీ వర్షాలకు, ఈదురు గాలులకు మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయి. పంట చేతికందే సమయానికి భారీ వర్షాలకు నేలమట్టం అవడంతో పంటలను చూసి రైతులు లబోదిబోమంటూ వినిపిస్తున్నారు. లక్షల రూపాయలు వడ్డీకి తెచ్చి మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే భారీ వర్షాల కారణంగా పంటలు పూర్తిగా పాడైపోయాయని బోరున విలపించారు. వెంటనే వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించే నష్ట పరిహారం అందేలా చూడాలని అధికారులను కోరారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాకు పంట నష్ట పరిహారం అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా అక్కంపేట రైతులు వేడుకున్నారు.

నేటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నేటి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గ్రీవెన్స్ డే ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురుస్తుండగా వివిధ శాఖల అధికారులు సహాయక చర్యలు, విధులలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

భారీవర్షాలతో హనుమకొండ బస్టాండ్ రోడ్ వరద ప్రవాహం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా




హనుమకొండ బస్టాండ్ రోడ్డులో రాత్రి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిత్యం వేలాదిగా ఆర్టీసీ బస్సులు వరద ప్రవాహంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి హనుమకొండ చౌరస్తా బస్టాండు నిత్యం వేలాది మందితో రద్దీగా ఉండే ప్రదేశం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు చాలా ఇబ్బందికి గురికావాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మండల వ్యాప్తంగా భారీ వర్షం

మత్తళ్లు పోస్తున్న చెరువులు

నవతెలంగాణ-దామెర



మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లోని చెరువులు నిండి మత్తల్లు పోస్తున్నాయి. ఊరుగొండ, ఓబులాపూర్, పులకుర్తి, కోగిలివాయి, పసరుగొండ, ముస్తాలపల్లి గ్రామాల్లో గల చెరువులు నిండి దిగువకు మత్తడిల ద్వారా ప్రవహిస్తున్నాయి. అధికారులు గ్రామాల్లోని చెరువులను వాగులు వంకలను పరిశీలిస్తున్నారు .ఊరుగొండ పెద్ద చెరువు మత్తడిని దామెర ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల్లోని మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయి వర్షాలు మరో రెండు రోజులు ఉన్నాయని వాతావరణ అధికారులు తెలుపటంతో రైతులు పత్తి, మిరవ, ఇతర కూరగాయ పంటలకు నష్టం వాటిల్లే ప్రమా దం ఉందన్నారు.. మండలంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు వెళ్ళవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని దామెర ఎస్సై కొంక అశోక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

సోమవారం సెప్టెంబర్ 2, 2024



చేప ఉత్పత్తులపై మహిళా సంఘాలకు శిక్షణ

నవతెలంగాణ-గణపురం

మండలం లోని గాంధీనగర్ గ్రామంలో జలజీవిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యస్‌విపి ఇండియా, ప్రభుత్వ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా సంఘాలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా మత్యశాక అధికారి అవినాష్ ఆధ్వర్యంలో చేప ఉత్పత్తులపై మహిళా సంఘాలకు చేప నిల్వ పచ్చడి, చేప అప్పడాలు, చేప మురుకులు(చెకోడిలు), చేప పకోడి, రొయ్యల పొట్టు, రొయ్యల కారా, ఆక్వేరియం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. జలజీవికా సంస్థ సభ్యులు, రేమా తవాడే, సతీష్ గంటా, యాదులపూర్ నంద కిషోర్, బూర కరుణ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 30మంది మహిళలు, మహిళా సంఘం అధ్యక్షురాలు బొల్ల రమ, పల్లెబోయిన లావణ్య, కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



15వ వార్డులో వన మహోత్సవం

కౌన్సిలర్ సరళ రాజలింగమూర్తి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 15వ వార్డు కాకతీయ ఇంద్రనగర్ కాలనీలో ఆదివారం ఇంటింటికి మొక్కలు, పూల మొక్కలు పంపిణీ చేశారు. 15వ వార్డ్ కౌన్సిలర్ నాగవెల్లి సరళ రాజలింగమూర్తి పాల్గొని ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ఇంటింటా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాదం ప్రణతి సులోచన మాటూరు రాధ, సుమలత, సంగీత, మాకు జగదాంబ, తిప్పన వేణి, సుమలత, రజిత, అంతడుపుల మమత, రజిత, అరుణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అలకనంద రాథోడ్‌కు నాట్య కళాజ్యోతి అవార్డు

నవతెలంగాణ-మల్హర్‌రావు



నాగశ్రీ సాంస్కృతికశాఖ స్వర్ణమధురిమ కల్చరల్ ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సుదీర్ఘ గానలాహరి సంగీత సాంస్కృతిక కార్యక్రమంలో మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద్ రాథోడ్ పాల్గొని తన నృత్య ప్రదర్శనతో ప్రతిభ చాటారు. జీనియస్ ఇండియా బుక్ అఫ్ రికార్డ్ బింగి నరేందర్‌గౌడ్,ముకుంద చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఖమ్మం చెరుకూరి రాజి, డాక్టర్ ఎస్ వెంకటేష్ చేతుల మీదుగా ఆమె నాట్య కళాజ్యోతి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు, గాయ కులు, స్వర మధురిమ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్, ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ,మ్యూజిక్ డైరెక్టర్ మాధవరావు,వివి.రెడ్డి, మల్లికార్జున్, నృత్యాకళాకారిని తల్లిదండ్రులు బానోత్ దివ్య-రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రైస్ మిల్ ఆపరేటర్ల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం



మండలంలోని రైస్ మిల్ ఆపరేటర్ల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రెడ్డి అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా అంకిళ్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా రేండ్ల రమేష్, ట్రెజరర్‌గా ఎండీ రాయ సాబ్. కోశాధికారిగా మార్తా వెంకటపతిని ఎన్నుకున్నారుజ ఈ ఎన్నిక సీఐటీయూ మండల కార్యదర్శి చెన్నూరు రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రైస్ మిల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ నాయకులు,గండ్ర అభిమాని గాజర్ల రాజు(చింటూ) తండ్రి గాజర్ల రఘుపతిగౌడ్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ తోట మానస శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మంద అశోక్‌రెడ్డి, నాయకులు బైరగాని కుమారస్వామిగౌడ్, పేరాల దేవేందర్ రావు, ఉడుత సాంబయ్యయాదవ్, ఇడబోయిన సంతోష్‌యాదవ్, పల్లెబోయిన సదయ్య, దోమల రవీందర్, శ్రీకాంత్, ఎడ్ల యాకేష్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగరాజు మృతి

నివాళులర్పించిన దుద్దిళ్ల శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ మంథని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నస్పూరి నాగరాజు అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు. నాగరాజు మృతిచెందిన విషయం తెలుసుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఫోన్‌లో బాధజత కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని అన్నారు. మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు హైదరాబాద్ హాస్పిటల్ చేరు కొని నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదివారం నాగరాజు అం త్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నస్పూరి నాగరాజు అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. నాగరాజు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందిన విషయం తెలుకున్న మండల కాంగ్రెస్ నాయకులు రుద్రారం గ్రామానికి చేరుకొని నాగ రాజు మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అంత్యక్రియలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సవేందర్, ఇందారపు అనిల్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

చర్చి ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని బెగ్లూర్, రాపల్లికోట గ్రామాల లోని యేసు ప్రేమించు చున్నాడు ప్రార్థనా మందిరాల ఆవరణలో ఆదివారం స్వచ్ఛధనం-పచ్చదనంలో భాగంగా పాస్టర్లు జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్ర మాన్ని చేపట్టారు. ముఖ్య అతిథులుగా యేసు ప్రేమించు చున్నాడు పరిచర్య లు ఫౌండర్ పాస్టర్ జోషఫ్, రెండు గ్రామాల సంఘ సభ్యులు, ప్రేయర్ టీమ్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు, ప్రేయర్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం... స్తంభించిన జనజీవనం

26 అడుగులకు చేరిన గణపసముద్రం చెరువు నీటి మట్టం
ఉప్పొంగిన మోరంచవాగు నిలిచిపోయిన రాకపోకలు
మత్తడి పడుతున్న వంగపెల్లివాని చెరువు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు ఆదివారం నాటికి 26 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చుట్టుపక్కల చెరువులు మత్తడి పడుతుండడంతో నీటిమట్టం పెరుగు తోంది. గణప సముద్రం చెరువు 30 ఫీట్లుకు నీరు చేరితే మత్తడిపడే అవకాశం ఉంది. గణప సముద్రం చెరువు మత్తడి పడితే మూడు పంటలకు డోకాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా గత రెండు సంవత్సరాలుగా మత్తడి పడుతూనే ఉంది. వర్షాలు ఇలానే కురిస్తే ఈ సంవత్సరం కూడా మత్తడి పడే అవకాశం ఉంది. గణప సముద్రం చెరువు నిండి జలకలతో ఉండడంతో ఆయకట్టు రైతులు ఆనందం వెలిబుచ్చుతున్నారు. అలాగే... గణపురం మండలంలోని అప్పయ్య



పల్లి, వెలుతుర్లపల్లి గ్రామాల మధ్యనున్న మోరంచవాగు ఉధతంగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. బుద్ధారం గ్రామంలోని వంగపల్లి వాణి చెరువు. నత్తడి పడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గత రెండు రోజులకు కురుస్తున్న భారీ వర్షాలతో మోరంచవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. బుద్ధారంలోని వంగపెల్లివాని చెరువు మత్తడిపడుతుండడంతో ఆ నీరంతా గణప సముద్రం చెరువులో కలుస్తోంది.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు



మల్హర్‌రావు : కాటారం, మల్హర్‌రావు మండలాల వ్యాప్తంగా ఆదివారం ఉరుములు, మెరుపులతో కూడిన బారి వర్షం కురిసింది. రెండు,మూడు గంటలపాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మానేరు, వాగులు ఉదతంగా ప్రవహించాయి. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలోని చిన్నతరహా ప్రాజెక్టు బొగ్గులవాగు ప్రాజెక్టు, కాపురం చెరువు,కుంటలు,చెరువులు మత్తళ్ళు దుకాయి.కాటారం మండలంలోని దామెరకుంట-అన్నారం మధ్యలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో చెన్నూర్‌కు రాకపోకలు బంద్ అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పత్తి,వరి పొలాలు నీట మునిగాయి.పశువుల కాపర్లు, మత్స్యకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ రవికుమార్, కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర సమయంలో 7995088372కు కాల్ చేయాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్

- అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్

నవతెలంగాణ-చిట్యాల



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, వాగులలో ప్రవాహం ఎక్కువ ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలనీ ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలని భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ పోలిస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని నైన్‌పాక మోరంచపల్లె మండల పోలిస్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అత్యవసరం ఐతే తప్ప బయటకి రావద్దని సూచించారు. రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినపుడు కరంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలు, యువకులు ఈతకి వెళ్ళరాదని వాగుల దగ్గర సెల్ఫీలు, ప్రజలు, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని చెప్పారు. ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో దాటే ప్రయత్నం చేయరాదని కోరారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో జిల్లా లోని లోతట్టు ప్రాంతాలు స్థానిక సిఐ మల్లేశ్, ఎస్ఐ శ్రవణ్‌తో కలిసి గ్రామాలు తిరిగి వాగులని పరిశీలించారు. అనంతరం ప్రజలకు తగిన సూచనలు చేశారు. జిల్లా పోలిస్ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఎటువంటి సహాయం కావాలన్నా డయల్100కు కాల్ చేయాలని సూచించారు.



'మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 2 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసి నందున మహదేవపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, మహాదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం కాళేశ్వరం గోదావరి నది ఒడ్డున ఉన్న చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నదన్న ఒడ్డుకు ఉండకూడదని హెచ్చరించారు. మండల ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రాకూడదని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరూ ఉండకూడదని అన్నారు. మత్స్యకారులు చేపలు పట్టుటకు గోదావరి లోకి,చెరువులు, వాగుల వద్దకు వెళ్ళకూడదని అన్నారు. పశువుల మేపుటకు అడవులకు వెళ్ళకూడదని, లోతట్టు ప్రాంతాలకు ఎవరూ కూడా వెళ్ళవద్దని తదితర సూచనలు ఇచ్చారు.

ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులను వ్యతిరేకించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు

బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఉక్రెయిన్, పాలస్తీనాపై అమెరికన్ సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష, యుద్ధోన్మాద దాడులను వ్యతిరేకించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు అన్నారు. అంతర్జాతీయ కార్మికవర్గ స్ఫూర్తితో సెప్టెంబర్ 1న దేశవ్యాప్తంగా "అంతర్జాతీయ యాక్షన్ డే' నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు సెప్టెంబర్ 1న అన్ని జిల్లా కేంద్రాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక నిరసనలు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ... 1946 నుండి పాలస్తీనియన్ల భూభాగాలను బ్రిటన్ అమెరికన్ సైన్యాలు ఆక్రమించుకొని బ్రిటన్, రష్యా, అమెరికా తదితర దేశాల్లోని యూదుల్ని పాలస్తీనా భూభాగంలో చొప్పించడంతో మొదలైన ఘర్షణలు గత 80 సంఎలుగా అనేక రూపాల్లో యుద్ధం కొనసాగుతోందన్నారు. పశ్చిమ ఆసియా (మధ్యప్రాచ్యం) అత్యంత విలువైన ఇంధన నిల్వలు ఉన్నాయన్నారు. వాటిపై తమ పెత్తనాన్ని నిలబెట్టుకోడానికి ఇజ్రాయిల్ సైన్యాన్ని అమెరికా దింపి యుద్ధాని అమానుషంగా కొనసాగిస్తుందన్నారు. దీని పర్యవసానంగా పాలస్తీనియన్ల నిత్యం అభద్రతలో జీవించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధ కాంక్షకు పాలస్తీనియన్లు బలికావాల్సి వస్తున్నదని అన్నారు. ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి శరవేగంగా పురోగమిస్తున్న యుగంలోనూ 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ప్రపంచంలో ప్రతి శాంతి కాముకులు వ్యతిరేకించాలని కార్మిక సంఘాలు కార్మికవర్గానికి, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, నరేష్, సారయ్య, వసంత లక్ష్మి, జ్ఞానేశ్వరి, సుశీల, నరసమ్మ, దుర్గం రాజు, ధనంజయ, పగిడి పాల్గొన్నారు.

కాలనీలలో నిఘా నేత్రాలు అమర్చుకోవాలి

భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాలనీలో సీసీ కెమెరాలు అమర్చుకొని నేరాల నియంత్రణకు కషి చేయాలని భూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలో హైటెక్ కాలనీ జీఎంఆర్ కాలనీలలో కెమెరాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ప్రాముఖ్యత వల్ల ఇటీవల కాలంలో హైటెక్ కాలనీలో జరిగిన దొంగతనం కేసులో సీసీ కెమెరాల ద్వారానే నిందితులను గుర్తించడం జరిగిందని అన్నారు. భూపాలపల్లి పట్టణం గ్రామాల్లోని ప్రతి వాడలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్రవ్యాప్తంగా రేపటి వరకు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ సూచన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండి ఏ విధమైన ప్రాణ నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలు, విపత్తులశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపద్యంలో చేపట్టిన సహాయక పునరావాస కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ డాక్టర్ జితేందర్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. స్థానిక ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల తీవ్రత దృష్ట్యా అన్ని స్థాయిల అధికారులు, సిబ్బందికి సెలవుల మంజూరు రద్దు చేయాలని ఆదేశించారు. విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను కోరారు. సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించడంలో జిల్లా కలెక్టర్లు చేపట్టిన ముందు జాగ్రత చర్యలు సఫలీకృతమయ్యాయని అభినందించారు. జెడ్పీ సీఈవో విజయలక్ష్మి ఆర్డీఓ మంగిలాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలి'

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్రవ్యాప్తంగా దళితు కార్పోరేషన్ రుణాలు, ఇతర సబ్సిడీ పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిందని, ఇప్పటి ప్రభుత్వం పాత పథకాలను పునరుద్ధరించాలని ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలతో దళితులు అభివృద్ధి చెందుతున్న తరుణంలో గత ప్రభుత్వం పాత పథకాలను రద్దు చేసి కొత్త కొత్త పథకాలను ప్రవే శపెట్టిందని తెలిపారు. గతంలో ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్సీ కార్పొరేషన్ ఇలా సబ్సిడీ పథకాలను రద్దు చేసిందని అన్నారు. సబ్సిడీ రుణాల రద్దుతో దళితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభు త్వం రద్దు చేసిన సబ్ ప్లాన్, సబ్సిడీ రుణాలు పునర్ ప్రవేశపెట్టి దళితులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దళితబంధు పథకాన్ని అమలు చేయా లని, అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని కోరారు.

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

- టీజీ ఎంప్లాయీస్ జేఏసీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీజీ ఎంప్లాయీస్ యూనియన్ జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ బూరుగు రవి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు అనంతరం రవి మాట్లాడుతూ... 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ,ఉద్యోగ విరమణ అనంతరం ఎంలాటి అస్సూరెన్స్ లేకుండా, షేర్ మార్కెట్ పెట్టుబడుల పై ఆధారపడిన , స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. రాబోయే కాలంలో చేపట్టే పోరాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

జేఏసీ వైస్ చైర్మన్ రేగూరి సుభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెన్షన్ ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదని, అది ఉద్యోగి హక్కు అన్నారు. 1982 లోనే సుప్రీం కోర్టు పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు అని తెల్పిందని, ఉద్యోగి విరమణ అనంతరం పెన్షనర్ ఎలాంటి గ్యారెంటీ పెన్షన్ లేక టెన్షన్‌గా బతకాల్సి వస్తుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మళ్ళీ కొత్తగా ఏకీకృత పెన్షన్ అనే మరో కొత్త మోసానికి తెరతీసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎం హరికృష్ణ, కార్యదర్శి ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దశరధ రామారావు, పీఆర్‌టీయూఎస్ ప్రధాన కార్యదర్శి కిరణ్ టీఎన్జీవోస్ పక్షాన సునీల్, పిఆర్‌టియుఎస్ రాష్ట్ర బాధ్యులు మందల రవీందర్‌రెడ్డి, తదితర ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రాథమిక సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం... పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని 3వ వార్డులో గ్రామపంచా యతీ మోటార్ పైప్‌లైన్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు కలుషితం అవుతుందని, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కోవడం లేదని స్థానిక ప్రజలు వాపోయారు.పైప్ లైన్ గెట్ వాల్ మురుగు నీటితో నిండిపోయిందని, పైప్ లైన్ లీకేజీ కావడంతో నల్లాల ద్వారా అదే మురుగు నీరు సరఫరా అయి కలుషితం అవుతోందని ఆరోపించారు. పైప్ లైన్ లీకేజీ సరిచేసి, గేట్‌వాల్వ్‌కు మరమ్మతు చేపట్టాలని కోరారు. ఇప్పటికే గ్రామంలో ఈగలు,దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రబలుతున్నాయని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.



తెగిపోయిన తాత్కాలిక రోడ్డు

- వాహనాలను దారి మళ్ళించిన పోలీసులు

నవతెలంగాణ-లింగాల ఘనపురం

మండలం లోని పటేల్ గూడెం లో యశ్వంతపూర్ వాగు పై రహదారి కోసం బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కోసం వేసిన తాత్కాలిక డైవర్షన్ రోడ్డు భారీ వర్షానికి తెగిపోయింది. దీంతో పోలీసులు వాహనాలను దారి మళ్ళించారు. వాగు వద్ద ఎస్ఐ శ్రవణ్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జనగామ నుంచి పాలకుర్తికి వయా కుందారం మీదుగా వెళ్లాల్సిన రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. కుందారం, కిష్టగూడెం, చీటూరు, కోలుకొండ పాలకుర్తికి వెళ్ళాల్సిన వాహనదారులు ప్రత్యామ్నాయంగా నేలపోగుల, చిన్నమడూరు , అప్పిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా వెల్లాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్

నవతెలంగాణ -జనగామ కలెక్టరేట్

ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు, వాగుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలాని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవాల్సిన యుద్ధ ప్రాతిపదికన చర్యల గురించి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, విద్యుత్, తదితర లైన్ డిపార్ట్మెంట్‌ల అధికారులతో కలెక్టర్ ఆదివారం రాత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాత్రి సమయంలో వివిధ శాఖల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరగకుండా బాధ్యతయుతం గా పనిచేసిన ప్రతీ ఒక్కరిని అభినందించారు. వర్షాలు ఆగిపోయేంత వరకు ఇలాగే అన్నీ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. తొందరగా పంచాయతీ సెక్రటరీ లు గ్రామాలలో టామ్ టామ్ చేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. శిదిలావస్థ భవనాల్లో ఉన్న వారు వెంటనే ఖాళీ చేసి సురక్షిత భవనాలకు చేరుకోవాలన్నారు. చేపలు పట్టేందుకు వెళ్లడం, అత్యవసర పని అని వాగులు దాటడం లాంటి చేయకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు అలర్ట్ గా ఉంటూ షార్ట్ సర్క్యూట్ సమస్యలను పరిష్కరించాలన్నారు. లో లైన్ ఏరియా లో మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ పోలీస్, పంచాయతీ, విద్యుత్, ఇరిగేషన్ తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు కొ ఆర్డినేషన్ చేసుకుంటూ వర్షాల వల్ల తలెత్తే ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలన్నారు. రెండు రోజుల వరకు అధికారులకు ఎలాంటి సెలవులు మంజూరు చేసేది లేదని స్పష్టం చేసారు.

అత్యవసరమైతేనే బయటకు రావాలి : కొమ్మూరి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

గత రెండు రోజులకు వస్తున్న వర్షాలు నేపథ్యంలో జనగామ నియోజకవర్గంలోని ప్రజలు ఎవరు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లాగా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, గాలి దుమారం, వర్షం వలన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని పలు సూచనలు చేశారు.

అప్రమత్తంగా ఉండాలి : జనగామ రూరల్ సీఐ

నవతెలంగాణ-లింగాలఘణపురం

జనగామ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాలగణపురం, చిల్పూర్ మండల పరిధిలోని గ్రామాల ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏమైనా అత్యవసర సమయంలో బయటకు వెళ్లాలని అన్నారు. పాత ఇళ్లల్లో నివసించే వారు వర్షాలు తగ్గు ముఖం పట్టే వరకు తెలిసిన వారి ఇళ్లల్లో నివాసం ఉండాలన్నారు. ఎక్కడైనా చెట్లు విరిగి పడినా, స్తంభాలు విరిగిపడినా, తదితర విద్యుత్ సమస్యలు ఉంటే గ్రామ అధికారులకు, పోలీసులకు తెలియజేయాలన్నారు. వర్షం కురిసినప్పుడు చెట్లు, స్తంభాల కిందకి వెళ్ళవద్దని తదితర జాగ్రత్తలు సూచించారు.



ఘనంగా బోనాలు

నవతెలంగాణ-లింగాలగణపురం

శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో గ్రామాలలో పోచమ్మ మైసమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. మండలంలోని కళ్లెం నెల్లుట్ల, వడిచర్ల గ్రామాలలో మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నెల్లుట్ల గ్రామంలో ప్రత్యేకంగా బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెట్ల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి మేక పిల్ల గావు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు



వెల్దండ లో...

నర్మెట్ట : నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో పోచమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. కాసర్ల పరశురాములు, కాసర్ల యాకయ్య కాసర్ల శ్రీకాంత్, రాజు, ఉమాకర్, రజకులు పాల్గొన్నారు.

మెగా రక్తదానం శిబిరం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలో వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 25మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ దారం అశోక్, సెక్రటరీ మెతుకు అనంత రాములు, ట్రెజరర్ బెల్లీ శ్రీధర్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గోడిశాల శివరామకృష్ణ, మండల సభ్యులు దేవునూరి రమణ, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ప్రెసిడెంట్ లయన్ గోడిశాల, ప్రధాన కార్యదర్శి లయన్ కందుకూరు నాగరాజు, కోశాధికారి లయన్ పార్థు సిద్దయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

జనగామలో వర్ష బీభత్సం...

- నిండుకుండలా రిజర్వాయర్లు
- రోడ్లకు గండ్లు, ప్రజల అవస్థలు

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. శనివారం రాత్రి నుండి ఆదివారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షాలు పడ్డాయి. దీంతో జిల్లాలోని చెరువులు కుంటలకు జలకల సంతరించుకుంది. పలు చెరువులు మత్తళ్ల పోస్తున్నాయి. వాగులు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. జనగామ పట్టణ వీధులన్నీ నీటిమయమయ్యాయి. డ్రైనేజీలన్నీ పొంగిపొర్లి రోడ్డుపై వర్షపు నీరు నిలిచింది. జనగామ చౌరస్తా నుండి హైదరాబాద్ హైవే కి వెళ్లే రోడ్డు పూర్తిగా జలమయమైంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పట్టణంలోని పలు కాలనీలలో వర్షం నీళ్ళు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. పట్టణంలోని మూడో వార్డు బాలాజీ నగర్, అక్షయ హొటల్ వెనకాల తదితర ప్రాంతాలలో గుంతలలో నీరు నిలిచిపోయింది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అలాగే పలు ప్రాంతాలలో అధికారులు



ప్రజలు సిబ్బంది అప్రమత్తంతో రోడ్లపై చేరుకున్న వర్షపు నీటిని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

జనగామ నుండి హుస్నాబాద్‌కు వెళ్లే రోడ్లలో బస్సు సౌకర్యం పూర్తిగా నిలిచిపోయింది. జనగామ నుండి హుస్నాబాద్‌కు వెళ్లే రోడ్డులో గానుగుపహాడ్ సమీపంలోని వడ్లకొండ వాగు వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు వర్షపు నీటికి పూర్తిగా తెగిపోయింది. దీంతో హుస్నాబాద్ వైపునకు హనుమంతపూర్, తరిగొప్పుల, తదితర గ్రామా లకు తండాలకు వెళ్లే ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. జనగామ నుండి పాలకుర్తికి వెళ్లే రూట్‌లో పటేల్‌గూడెం వద్ద నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డు తెగిపోయింది. దీంతో రాకపోకలు పూర్తిగా స్పందించిపోయాయి. రఘునాథపల్లి మండల కేంద్రంలో జనగామ-వరంగల్ జాతీయ రహదారిపై వర్షానికి భారీగా వరద నీరు హైవేపై చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్పందించిన జనగామ డిసీపీ, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని రోడ్డుపై నీటిని తొలగిం చారు. కాగా జిల్లా వ్యాప్తంగా 200 చెరువులకు పైగా వరద నీరు చేరుకొని మత్తల్లు పోస్తున్నట్టు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. జనగామ మండలంలోని చెరువులతోపాటు తరిగొప్పుల పెద్ద చెరువు నర్మెట బచ్చన్నపేట మండల వాగులు, ఉధృతంగా పారుతున్నాయి.

రిజర్వాయర్లకు భారీగాచేరుతున్న వరద నీరు..

జిల్లాలోని పలు రిజర్వాయర్లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. జిల్లాలోని గండిరామారం రిజర్వాయర్ లో ఇప్పటివరకు 0.341 టిఎంసిల నీరు వచ్చి చేరింది. అలాగే బొమ్మకూర్ రిజర్వాయర్‌లో 0.127 టీఎంసిలు, చిట్ట కోడూర్ 0.135, నవాబుపేట 0.102, స్టేషన్ ఘనపూర్ 0.697, అశ్వరావుపల్లి రిజర్వాయర్‌లో 0.456 టీఎంసీల నీరు వచ్చి చేరింది.

వర్షాపాతం నమోదు ఇలా...



జిల్లాలోని కొడకండ్ల మండలంలో అత్యధికంగా 272.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రఘునాథ్ పల్లి మండలంలో 150. 6, దేవరుప్పులలో 148.4, నర్మెటలో 91.1, జనగామలో 82.8, బచ్చన్నపేటలో 85.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా సరాసరి 107.2 మీ మీ వర్షపాతం నమోదయినట్లు అధికారులు తెలిపారు.

అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జిల్లా లో ఎడతెరాపి లేకుండా కురుస్తున్న వర్షం కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ కోరారు. పలు మండలాల్లో సైతం నీటి వరద ఉధతిపై జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఆదేశాలను జారీ చేశారు. ఇబ్బందులు ఏర్పడుతున్న ప్రాంతంలో అధికారులు పోలీస్ శాఖ అప్రమత్తమై విధులు నిర్వహించేలా ఆదేశించారు. వర్షపు సమాచారం కోసం కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలిగినట్లయితే కలెక్టరేట్‌లోని టోల్ ఫ్రీ నెంబర్ 905238621 కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.

రోడ్లన్నీ జలమయం.. ప్రజల ఇక్కట్లు

- పలు కాలనీల్లో చేరిన వరద నీరు
- గోడు పట్టని ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్

ఇటీవల రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లపై వరద నీరు నిలిచి ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో కుడుముల కుంట, నమిలిగొండ గ్రామంలో పెద్దచెరువు, నష్కల్ గ్రామంలో చెరువులు పూర్తిగా నిండి మత్తడి పోస్తున్నాయి. ప్రధాన జాతీయ రహదారిపై మీదికొండ క్రాస్ రోడ్డు వద్ద వరదనీరు చేరడం, రఘునాథపల్లి



మండల కేంద్రంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలోని 6వ వార్డులోకి వర్షపు ప్రభావంతో గ్రామంలోని వరద నీరంతా ఎస్సీ కాలనీలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని 16 వ వార్డు పూర్తిగా జలమయం అయ్యాయి. దీంతో



ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఇంత దుస్థితికి కారణం అధికారుల వైఫల్యమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారుల చుట్టూ తిరుగుతున్నా. తమ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి తమ సమస్యకు పరిష్కారం చేయాలని వేడుకుంటున్నారు.

ముంపు ప్రాంతాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరిశీలన

నవతెలంగాణ-కొడకండ్ల

తుఫాను ప్రభావంతో గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తూ మత్తలు పోయడంతో తీవ్రంగా పంట నష్టం వాటిల్లింది. భారీ వర్షాలకు తొర్రూర్ హైదరాబాద్ హైవే రోడ్ వద్ద వరద ప్రవాహనికి రోడ్డు కొట్టుకపోవడంతో ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వెహికల్ నడవకపోవడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలకు మండలంలో నర్సింగాపురంలో గ్రామంలో ముప్పు గురైన పంట పొలాలను పాలకుర్తి ఎమ్మెల్యే



యశస్విని రెడ్డి పర్యటించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున పరిసర ప్రాంతాలు కలుషితమే ప్రమాదం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు ఎత్తుకుంటే సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలో ఉన్న 31 చెరువులు కుంటలు మొత్తం మత్తడి పోయడంతో వరి పొలాలు లోయల్ గా ఏర్పడి పంట నష్టం జరిగింది. పత్తి పంట భారీ వర్షాలకు నేలమట్ట మై పూత ఖాతా రాలిపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. ఆమె వెంట ఆర్డిఓ ఎమ్మార్వో ఎంపీడీవో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా అధికారులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు ఇబ్బం దులు రాకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఆదివారం భారీ వర్షాలు కు రుస్తున్న నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై హై దరాబాద్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి అధ్యక్షతన ఉన్నతాధి కారులతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కలెక్టరేట్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా , త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధికారు లు అందుబాటులో ఉండాలని, ప్రజలను అప్ర మత్తం చేయాలని, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికా రులు అందుబాటులో ఉండాలన్నారు. వాగులు, వంకలు దాటనీయరాదని, హైవే రహదారులపై ప్రవహిస్తున్న వరదనీటిలో వెళ్లేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు. జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందన్నందున అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జనగామ జిల్లాలో కొడకండ్ల, జనగామ, దేవరుప్పుల మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినదని, జిల్లాలోని జనగామ, పాలకుర్తి మండలాలలో తాత్కాలిక రోడ్లు తెగినందున రాకపోకలకు చర్యలు చేపట్టామన్నారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు జరగలేదని, అధికారులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. తక్షణ సమాచారం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ నెంబర్ 9052308621 అందుబాటులో ఉంటుందని, ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

పాత పెన్షన్ సాధనే మా లక్ష్యం : ఉద్యోగ సంఘాల నాయకులు

నవతెలంగాణ-జనగామ

ఉద్యోగ,ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని ఓపీఎస్ మినహా మరే ప్రత్యామ్నాయాలకు అంగీకరించేది లేదని తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ జన గామ జిల్లా కమిటీ అధ్యక్షులు ఖాజా షరీఫ్‌స్ప ష్టం చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రాష్ట్రంలో అమలు అయిన సెప్టెంబర్ 1వ తేదీన జరిపే పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఆదివారం జన గామ జిల్లా కేంద్రంలో భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కలెక్టర్ కార్యాలయం సముదాయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భం టీజీఈ జేఏసీ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సీపీఎస్ రద్దు ఓపిఎస్ అమలుహామీని నిలబెట్టుకోవాలని కోరారు. సీపీఎస్‌ను యూపీఎస్‌గా మార్చడం ద్వారా మరో



మోసానికి కేంద్రం ఒడిగడుతుందని మండిపడ్డారు. ఓపిఎస్ మినహా మిగాతావేవి తమకు సమ్మతం కాదని అన్నారు. టీజీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం కొర్నేలియస్ మాట్లాడుతూ ఉద్యోగుల ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. కేంద్రం తీసుకువస్తున్న యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకించి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆయా ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. నాయకులు చంద్రశేఖరరావు, మైపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, లక్ష్మణ మూర్తి, రామ్ నరసయ్య, ఎల్లారెడ్డి, హమీద్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు, విద్యాసంస్థలకు సెలవు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉదతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దనే ఉద్దేశంతో నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు ఈ నెల 2న (సోమవారం) సెలవు ప్రకటించారని, ఈ నెల 14వ తేదీన రెండవ శనివారం సందర్భంగా ఉన్న సెలవు విద్యాసంస్థలకు వర్తించదని అన్నారు. ఆరోజున విద్యా సంస్థలు పనిదినంగా గమనించాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా తమ ఆదేశాలను పాటించాలని సూచించారు.

పోతారంలో వర్షాలకు కూలిన ఇల్లు

నవతెలంగాణ-తరిగొప్పుల



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పోతా రం గ్రామంలో వంగపల్లి నర్సమ్మకు చెందిన పెంకుటిల్లు ఆదివారం ఉదయం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ ఇంట్లో వంగపల్లి నర్సమ్మతో పాటు భర్త వెంకటయ్య నివసిస్తున్నారు. అయితే ఇల్లు కూలిన సమ యంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

ఎడతెరిపి లేని వర్షం...

నవతెలంగాణ - నర్మెట్ట



రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు నిండి మత్తడి పోస్తున్నాయి. వాగులు వంకలు, చెక్‌డ్యాంలు తెగి రోడ్లు పైకి నీరు చేరింది. రాకపోకలు అంతరాయం ఏర్పడింది. వెల్దండ, హనంతపూర్ అమ్మపురం గ్రామంలో రోడ్లు తెగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల లోకి నీరు రావడంతో నీరు ఎత్తిపో సుకుంటూ తల్లిదండ్రులకు పిల్లలు సహాయం చేస్తున్నారు. నర్మెట్ట ఊర చెరువు, నల్లచెరువు, గండిరామరంలోని, చెరువు మత్తడి దుంకుతు న్నాయి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అంటున్నారు,

పాలకుర్తి రూరల్ :



మండలంలోని రాఘవపురం గ్రామ ప్రజలు మెయిన్ రోడ్డుకు గ్రామ సమీపంలోని కల్వర్టు పొంగిపొర్లుతోంది. దీంతో జనం బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇదే విధంగా పాలకుర్తి నుండి తొర్రూరు వెళ్ళే ప్రధాన రహదారి కూడా రాకపోకలకు అంత రాయం ఏర్పడింది.

రోడ్డుపై కూలిన చెట్టు..


నవతెలంగాణ-లింగాల గణపురం



మండల కేంద్రానికి సమీపంలో నెల్లుట్ల మోత్కూర్ ప్రధాన రహ దారిపై భారీ చెట్టు ఈదురుగాలులకు కూలిపోయింది. దీంతో వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. జనగామ నుండి మోత్కూర్‌కి వెళ్లే ప్రధాన రహదారి మండల కేంద్రం సమీపలో పెద్ద చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. మండల కేంద్రానికి చెందిన గ్రామస్తులు యువకులు చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. మండలంలోని చీటూరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. జనగామ పాలకుర్తికి వెళ్లే ప్రధాన రహదారి పటేల్ గూడెం గ్రామ సమీపంలో యశ్వంతపురం వా గుపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టగా వాహనదారుల కోసం తాత్కా లికంగా ఏర్పాటు చేసిన రోడ్డు తెగిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలకుర్తికి వెళ్లే వాహనాలను పోలీసులు దారిమళ్ళించారు.

ఘనంగా 'ఉత్సవ ఊరేగింపు'

నవతెలంగాణ-బచ్చన్నపేట



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, రామచంద్రపురం గ్రా మంలో ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక, కొన్నె ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్య క్రమం నిర్వహించారు. కృష్ణాష్టమి నుండి నేటి వరకు ప్రత్యేక పూల అ నంతరం రామచంద్రపురం పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు, భువ నగిరి, చేర్యాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి.

తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ

నవతెలంగాణ-మహబూబాబాద్

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సీపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేశారు. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం నుండి నెహ్రూ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ నాయకులు మాట్లాడారు. ఉద్యోగ జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డే బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు, ఈ కార్యక్రమంలోటీజీవో జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో ఎన్ని పెన్షన్ చెల్లించే విధానం సరికాదని, పాత పెన్షన్ విధానమే ఉద్యోగులకు మేలని ఆయన అన్నారు ఉద్యోగులందరూ కోరుకునే ఓ పి ఎస్ ను వెంటనే పునరుద్ధరించాలని చెప్పి ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు సామ మల్లారెడ్డి, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం టి ఎస్ సి పి ఎస్ యు బాధ్యులు నాగముని, టిఎస్ టిటిఎఫ్ బాధ్యులు రవీందర్, వీరు నాయక్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షులు పొక్కుల సదానందం వివిధ సంఘాల బాధ్యులు కళ్లెం వెంకట్ రెడ్డి , భూక్యా రామోజీ నాయక్ మైస రోహిత్ కుమార్ , రామలింగారెడ్డి భిక్షపతి వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ , నాగరాజు అశోక్‌లు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య వేదిక(జేఏసీ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నిరసన ప్రదర్శనకు భారీగా కురుస్తున్న వర్షం కారణంగా ఈదులపూసపల్లి రోడ్డులోని పీఎస్ఆర్ కన్వెన్షన్ వద్ద రోడ్డు దాటకుండా వరద ఉధృతి ఉన్నందున కోర్టు దగ్గర ఏర్పాటుచేసిన నిరసన శిబిరానికి చేరుకోలేక అక్కడే అందుబాటులో ఉన్న జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో వరదలోనే నిరసన తెలియజేశారు. ఈకార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా కౌన్సిలర్ రాచకొండ ఉపేందర్‌తో టీపీటీఎఫ్ నాయకులు సజ్జనము విద్యాసాగర్, గోనె కార్తిక్, ధరావత్ మోహన్, సుజాత టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ మైస రోహిత్, వెటర్నరీ సంఘం నాయకులు రామ్ కిషోర్, ఏటీఏ నాయకులు మూతి బద్రి, ఉపాధ్యాయులు మౌనిక, శ్రీలత, మానస తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత

ఉధృతంగా మత్తడి పోస్తున్న పెద్ద చెరువు
పొంగి పొర్లుతున్న వాగులు
వర్షాభావంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



నవతెలంగాణ-బయ్యారం:

గత రెండు రోజులుగా ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అతలాకుతులమవుతున్నారు. మండలంలోని పాకాలేరు, అలిగేరు తీవ్ర ఉద్రిక్తతతో ప్రవహిస్తున్నాయి. మండలంలోని నామాలపాడు డౌన్ వంతెన వద్ద మహబూబాబాద్ - ఇల్లందు ప్రధాన జాతీయ రహదారిపై నీరు తీవ్రంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని ప్రధాన జలపాతాలు జల సవ్వడులతో పరవళ్ళు తొక్కుతున్నాయి. మండలంలోని నామాలపాడు వద్ద డౌన్ వంతెన పై ఉద్రిక్తంగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని కంబాలపల్లి - సుద్దరేవు గ్రామాల మధ్య గల వాగు తీవ్ర ఉద్రిక్తతతో ప్రవహించి ఆ గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అల్లిగూడెం - పంది పంపుల గ్రామాల మధ్య గల పంది పంపుల వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కొత్తపేట గ్రామం నుంచి కోటగడ్డ వెళ్లే బ్రిడ్జిపై వరద నీరు ప్రవహించడంతో ఆ గ్రామాల మధ్య రాకపోకలు మరిచిపోయాయి. మండలంలోని మోట్ల తిమ్మాపురం గ్రామానికి రాళ్ళయేరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బయ్యారం పెద్ద చెరువుకు వరద నీరు భారీగా చేరడంతో 3 అడుగుల ఎత్తుతో బయ్యారం పెద్ద చెరువు మత్తడి పోస్తుంది. మండల కేంద్రానికి ఇరువైపులా గల పాకలేరు, అలిగేరు తీవ్ర ఉద్రిక్తతతో ప్రవహించి వరి, మొక్కజొన్న, మిర్చి పంట పొలాలు మునిగిపోయాయి. ఈవరద ప్రభావం ఎక్కువ గా ఉన్న గ్రామాల్లో మండల రెవిన్యూ సిబ్బందితో కలిసి తహసీల్దార్ బి.విజయ, పోలీస్ సిబ్బందితో సిఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి మండలంలో వరద ప్రభావం ఉన్న అన్నీ గ్రామాల్లో పర్యటించారు.

కూలిన కోళ్ల ఫాం..రూ. 10 లక్షల నష్టం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలంలోని విఎస్ లక్ష్మీపురం గ్రామంలోని కురిసిన వర్షాలకు కోళ్ల ఫారం కూలిపోయింది గత రెండు సంవత్సరాల క్రితం ఐలబోయిన కమలాకర్ కోళ్ల ఫాం రూ.10 లక్షలు ఖర్చు పెట్టి నిర్మించుకున్నారు అందులో 3000 వేల కోళ్ళ పెంచుతున్నారు. అకాల వర్షంతో కోళ్ల ఫాం కుప్పకూలిపోయింది దాదాప రూ.16 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అంచనా ప్రభుత్వం తనను ఆదుకోవాలని కమలాకర్ విజ్ఞప్తి చేశారు.

యువకుడిని కాపాడిన రెవెన్యూ సిబ్బంది

నవతెలంగాణ- కొత్తగూడ

మండల సమీపంలోని గుంజేడుతోగు వాగులో గత రాత్రి చుంచ శివ అనే యువకుడు వాగు దాటుతూ ప్రమాదవశాత్తు కొట్టుకపోయాడు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడ పోలీసులు తహసీల్దార్, వాగు దగ్గరకు చేరుకున్నారు. వాగు కు కొద్ది దూరంలో చెట్టును పట్టుకొని ఉన్న శివను గమనించిన పోలీసులు తాడుతో కాపాడడానికి ప్రయత్నించారు. తాడు వరద తాకిడికి అక్కడికి చేరుకోలేకపోవడంతో తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ పాపారావు ఈత కొట్టుకుంటూ వెళ్లి శివకు తాడు కట్టి బయటికి తీసుకొచ్చారు. రాత్రి ధైర్యసహసాలు చేసి ప్రాణాలు కాపాడిన జనగం పాపారావును తహసీల్దార్ రమాదేవి, ఎస్సై కుశ కుమార్‌లు అభినందించారు.

ప్రయాణికులకు ఆహారప్యాకెట్లు పంపిణీ..

నవతెలంగాణ- డెస్క్

కేసముద్రం రైల్వే స్టేషన్‌లో సంఘమిత్ర రైలు వరద కారణంగా నిలిచిపోయింది. రైలులో సుమారు 5000 మంది ప్రయాణికులు ఆహార కొరత ఇబ్బందులు తట్టుకోలేక విలవిలాడుతున్న సమయంలో కొన్ని సంఘాలు స్వచ్ఛందంగా ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అంతేకాకుండా రైల్వే అధికారుల సహకారంతో బస్సు ప్రయాణాల ద్వారా ఇతర ప్రైవేటు వెహికల్స్ ద్వారా పంపించారు.

అత్యవసరం అయితేనే బయటికి రావాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత



నవతెలంగాణ-మహబూబాబాద్

అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ములగు ,భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ప్రజలు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయతే తప్ప బయటకు రావొద్దని మాజీ ఎంపీ, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోది కవిత కోరారు. ప్రకృతి వైపరీత్యాలు భారీ వర్షాల నేపథ్యంలో కొన్ని గ్రామాల్లో చెరువులు నిండుకుండాలా మారి ఉప్పొంగి గ్రామాల్లోని ఇండ్లలోకి నీళ్ల చేరాయని ,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రహదారులపైన వాగులు పొంగిపొర్లుతున్నాయాని, వర్షపు నీటితో రహదారులు వాగులను తలపిస్తున్నాయని దయచేసి ఇటివంటి పరిస్థితులలో ప్రయాణాలు మానుకోవాలని కోరారు.

మహబూబాబాద్‌లో భారీ వర్షాలు







పోటెత్తిన వరద..

రైల్వే ట్రాక్ పునరుద్ధరణకు తీవ్ర ప్రతి బంధకం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ జిల్లాలో రెండు ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో కాజీపేట-విజయవాడ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. గత రెండ్రోజులుగా మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఈ జిల్లాలో సగటున 29.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నెల్లికుదురు మండలంలో 46.9, చిన్నగూడూరులో 45, నర్సింహులపేటలో 40.5, కేసముద్రంలో 37.7, మహబూబాబాద్‌లో 37.4, దంతాలపల్లి, కురవిలో 35.4. మరిపెడలో 35.2, తొర్రూరు, డోర్నకల్‌లో 26.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యంత భారీ వర్షాలు కురియడంతో చెరువులు, కుంటలు నిండిపోయి మత్తడ్లు పోస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురియడంతో భారీ వరద రైల్వే ట్రాక్‌ను ముంచెత్తింది.

చెరువులకు గండ్లతోనే..

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో 37.4 సెంటీమీటర్లు, కేసముద్రంలో 37.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎగువన వున్న నెల్లికుదురు, నర్సింహులపేట మండలాల్లో 46.9, 40.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాబాద్ శివారులోని అయోధ్యపురం చెరువుకు గండిపడడంతో భారీ వరద రైల్లే ట్రాక్‌ను ముంచెత్తింది. తుమ్మలచెరువు, ఊరచెరువులు మత్తళ్లు పడి భారీ వరద ఈదులపూసపల్లి చెరువుకు భారీ వరద చేరింది. ఈ వరద తాళ్లపూసపల్లి రైల్వే ట్రాక్ కిందనున్న కల్వర్టు నుండి ప్రయాణించాల్సి వుంది. ఆదివారం వేకువజాము నుండి కురిసిన భారీ వర్షానికి వరద పోటెత్తడంతో రైల్వే ట్రాక్ కింద వున్న కంకర కొట్టుకుపోయి 100 మీటర్ల మేరకు రైల్వే ట్రాక్ గాలిలో తేలియాడడంతో రైల్వే సిబ్బంది అప్రమత్తమై రైళ్లను ఎక్కడికక్కడే నిలిపివేశారు. ఇదిలావుంటే మహబూబాబాద్ జిల్లాలోనే ఇంటికన్నె-కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ వరద తాకిడికి గురై ట్రాక్ కింద కంకర మొత్తం కొట్టుకుపోయింది. ఇక్కడ సైతం రైల్వే ట్రాక్ గాలిలో తేలియాడడంతో కాజీపేట-విజయవాడ మధ్య రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. 24 రైళ్లను అధికారులు రద్దు చేశారు. మరో 9 రైళ్లను దారిమళ్లించారు.

వరద తగ్గితేనే పునరుద్ధరణకు అవకాశం..

ఈ రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు తగ్గి, వరద తగ్గితేనే ట్రాక్‌ను పునరుద్ధరించడానికి అవకాశముంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డుస్థాయిలో భారీ వర్షం జిల్లావ్యాప్తంగా నమోదు కావడంతో వరద ఉధృతి రైల్వే ట్రాక్‌పై పడింది. దీంతో రైల్వేకు భారీ నష్టం జరిగింది. రైళ్ల పునరుద్ధరణకు ఎన్ని రోజులు పడుతుందనేది వాతావరణ అనుకూలతను బట్టి వుంటుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. సోమవారం సాయంత్రం వరకు భారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైల్వే ట్రాక్ పునరుద్ధరణలో జాప్యం జరిగే అవకాశమున్నట్లు భావిస్తున్నారు.

కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలి

సెల్ఫీలతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు
ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే అధికారులకు సమాచారం అందించాలి
ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

అల్పపీడన ప్రభా వంతో జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద తాపిడికి గురైన ప్రాం తాల్లో కాంగ్రెస్ కార్య కర్తలు సహాయక చ ర్యల్లో పాల్గొనాలని, లో తట్టు ప్రాంతాల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళినాయక్ తెలిపారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అవసరమైతే గాని బయటికి రావాలని సూచించారు అలాగే వృద్ధులు, చిన్నపిల్లలు వాగుల దగ్గరికి గాని, ప్రవహించే నీటి దగ్గరకు వెళ్ళకూడదని, యువత సెల్ఫీల కోసం వాగుల దగ్గర సాహసాలు చేసి వారి యొక్క ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే పోలీసు వ్యవస్థ 100 కి ఫోన్ చేయాలని లేదా సంబంధిత దగ్గరలో ఉన్న అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. మహబూబాబాద్ జిల్లా లోని అన్ని వ్యవస్థల అధికారులకు ఫోన్ చేసి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా భారి స్థాయిలో వర్షం కురవడంతో పలు మండలాల్లోనే గ్రామాలలో చెరువు ఆయకట్టలు తెగి గ్రామాలలోకి నీళ్ల రావడంతో ప్రజలు చాలా అస వ్యస్తంగా ఇబ్బం దులకు గురవు తున్నారా ఎలాంటి అవసరం ఉన్నా సరే వెంటనే తగు అధికారులకు సమాచారం అందించాలని, కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వాగులు, చెరువులు పొంగి పొర్లుతుండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. భారీ వర్షాల నేపథ్యంలో కొన్ని గ్రామాల్లో చెరువులు నిండుకుండలా మారి ఉప్పొంగి గ్రామాల్లోని ఇండ్లలోకి నీళ్ల చేరాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రహదారులపైన వాగులు పొంగిపొర్లు తున్నాయాని, వర్షపు నీటితో రహదారులు వాగులను తలపిస్తున్నాయని దయచేసి ఇటివంటి పరిస్థితులలో ప్రయాణాలు మానుకోవాలని కోరారు.



మచిలీపట్నం, సింహపురి ఎక్స్‌ప్రెస్ రైళ్ల దారి మళ్లింపు

నవతెలంగాణ-మహబూబాబాద్

అల్పపీడనం భారీ వర్షాల మూలంగా మహబూబాబాద్ తాళ్లపూసల పల్లి రైల్వే స్టేషన్ల మధ్య ట్రాక్ కొట్టుకపోవడంతో మహబూబాబాద్‌లో నిలిచిన మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు రైల్వే శాఖ అధికారులు దారి మళ్లించి సికింద్రాబాద్‌కు పంపించారు మళ్లీ రివర్స్‌లో డోర్నకల్ మీదుగా మోటమర్రి విష్ణుపురం నల్గొండ మీదుగా సికింద్రాబాద్ కు పంపించారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు

నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో నేడు (అనగా) సెప్టెంబర్ 2 సోమవారం జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సెలవు ప్రకటించారు. జిల్లాలో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, కుంటలు, వాగులు ఉదతంగా ప్రవహిస్తున్నందున అందరి శ్రేయస్సు దశ్య, విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో నేడు (అనగా) సెప్టెంబర్ 2 సోమవారం, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు


నేటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో నేడు (అనగా) సెప్టెంబర్,2 సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు, చేసినట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉదతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో నేడు (అనగా) సెప్టెంబర్ 2 సోమవారం, జరగబోయే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, కావున జిల్లాలోని ప్రజలు ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమం ధరకస్తులతో కలెక్టరేట్ కు రాద్దని జిల్లా కలెక్టర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలు తెలిపారు.

భారీ వర్షాలతో కూదెలైన అన్నదాత

పడిపోయిన పంట చేను..అపార నష్టం..



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు అపార నష్టం చవిచూశారు ఎక్కడ చూసినా పడిపోయిన పత్తి చేలు మొక్కజొన్న చేనులు అడ్డం పడిపోయాయి. నాంచారిమడూరు గ్రామానికి చెందిన సర్వేశ్వరరావు 20 ఎకరాల భూమిని లీజుకు తీసుకొని బొప్పాయి తోట పెడితే రాత్రికి రాత్రి వర్షానికి బొప్పాయి చేను మొత్తం నేలకొరిగింది. అలాగే వివిధ గ్రామాలకు చెందిన రైతులకు పత్తి చేను భారీ వర్షానికి ఈదురుగాలులకు నేలకొరిగాయి. కంఠాయపాలెం వెంకటాపురం హరిపిరాల తదితర గ్రామాల్లో వరి చేనులు నీట మునిగాయి. ప్రభుత్వం ఆదుకొని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందివ్వాలని రైతులు కోరారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు ఆదివారం ఉదయం జోరు వాన సైతం లెక్కచేయకుండా అధికారులతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ధైర్యం కల్పించారు వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల నరసయ్య గ్రామానికి చెందిన బర్లచెరువులో గల్లంతయిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పంట పొలాలను పరిశీలించి చెరువు కట్టలపై మట్టిని పోయడానికి సైతం జేసీబీలను తెప్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు..ఇక కాలువలు, వరదలు వచ్చే పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో తూణం శ్రావణ్, సోమ రాజశేఖర్, మొగుళ్ల లింగన్న, చిత్తలూరి శ్రీనివాస్, కాందాడి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

చేపల వేటకు వెళ్లి..వ్యక్తి గల్లంతు

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల నరసయ్య శనివారం సాయంత్రం జోరువాన సైతం లెక్కచేయకుండా చేపల వేటకు వెళ్లి గ్రామంలోని బర్లచెరువులో గల్లంతయ్యారు. శనివారం సాయంత్రం వెళ్ళిన వ్యక్తి ఆదివారం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మునీనరయ్యారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.

జలదిగ్బంధంలో.. గూడూరు మండలం

అప్రమత్తమైన అధికారులు..

నవతెలంగాణ-గూడూరు

ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గూడూరు మండలం జలదిగ్బంధంలో చిక్కుకుంది. మండలాధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మండల కేంద్రంలోని పాకాల వాగు వద్ద వరద ఉధృతి పెరగడంతో నెక్కొండ, కేసముద్రం, మండలాలకు పూర్తిస్థాయిలో రాకపోకలు నిలిచిపోయాయి. గూడూరు నుండి మహబూబాబాద్ వెళ్లే నేషనల్ హైవే 365 రోడ్డుపై మహబూబాబాద్ జమాన్లపల్లి మధ్యలో ఉన్న పాకాల వాగుపై ఎప్పుడు లేని విధంగా వరద ఉధృతి రావడంతో పూర్తిస్థాయిలో రాకపోకలు స్తంభించాయి గూడూరు తహసీల్దార్ గోలి కోమల, ఎంపీడీవో వీరస్వామి, వివిధ శాఖల అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. ఏజెన్సీ గ్రామాలైన మట్టేవాడ, నేలవంచ దొరవారి తిమ్మాపురం గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ఏజెన్సీ ప్రజలకు సూచించారు. పంచాయతీరాజ్ రెవిన్యూ శాఖలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుంది. మండలంలోని పలు చెరువుల కుంటలు అలుగులు పడ్డాయి. మండలంలోని అయోధ్య పురం గ్రామ పంచాయతీ, వాయలు బంధం గ్రామ సమీపంలోని ఫీడర్ ఛానల్ కు గండి పడడంతో గ్రామంలోకి వరద ఉధృతిపెరిగింది. నివారణ చర్యలు చేపట్టారు నీటిపారుదల శాఖ డిఈ ఉపేందర్ అక్కడికి చేరుకొని పర్యవేక్షించారు గూడూరు మండల కేంద్రంలోని పాకాల వాగు వద్ద వరద ఉధృతిపెరగడంతో ఎస్సై గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గేట్లను ఏర్పాటు చేశారు పోలీసలు బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాకాల వాగుకు ఇరువైపులా ఉన్న వేసిన వరి పొలాలు పూర్తిస్థాయిలో కొట్టుకుపోయాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. పాకాల వాగు ఉద్రిక్తతను తహసీల్దార్ గోలి కోమల, ఎంపీడీవో వీరస్వామి. నేటిపారుదల శాఖ డి ఈ ఉపేందర్‌లు వేరువేరుగా వరద ఉధృతిని పరిశీలించారు. పాకాల వాగు సమీపంలో ఉన్న గోదాముల్లో నిల్వ ఉన్న ధాన్యం భద్రతపై అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మండలంలోని భీముని పాదం జలపాతం పరవళ్ళు తొక్కుతుంది వరద ఉద్రిక్తత ఎక్కువగా ఉండడంతో పర్యటకులెవరు సందర్శనకు రాకూడదని గూడూరు అటవీశాఖ అధికారి బి సురేష్ తెలిపారు.

మరిపెడలో వర్షం భీభత్సం..

నవతెలంగాణ-మర్రిపెడ:

ఎడతెరిపి లేకుండా కురుస్తున వర్షాలకు మండలంలోని వర్షం భీభత్సం సృష్టించింది. 15 గంటలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి గ్రామాలు, పట్టణం జలదిగ్బంధమయ్యాయి. మండలంలోని ఊళ్లపల్లి, బీజ్‌రాజ్‌పల్లి, నునావత్‌తండా, భూక్యతండా, సీతారాంనాయక్ తండా, బాల్నిధర్మారం, ఇన్‌కమ్‌పాడు తదితర గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. ఈగ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టింది. దీంతో మేకలు, గొర్రెలు, పశువులు, జంతువులు కొట్టుకుపోయాయి.

చెరువులకు గండి..

గాలివారిగూడెం, ఎద్దుర్ల, చిల్లంచెర్ల, ఊళ్లపల్లి, తుమ్మలచెరువు తండా, జమ్మికుంట తదితర గ్రామాల్లో చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయి .దీంతో వరద నీరంతా ఆకేరు, మున్నేరువాగులో కలవడంతో వరద ఉధృతి పెరిగింది.

జాతీయ రహదారికి గండి..

మహబూబాబాద్, మరిపెడ బంగ్లా 365 జాతీయ రహదారి పీఎస్‌గూడెం వద్ద భారీగా గండి పడి గ్రామాల్లోకి నీరు చేరింది. అంతేకాక తండ్రి కూతరు ఆవరదలో ఇద్దరు గల్లంతయ్యారు. ఇదే సందర్భంగా పాల్వంచ నుండి మరిపెడ బంగ్లాకు మేయిన్ విద్యుత్ లైన్ ధ్వంసం కావడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల వాగులు, వంకలు పొర్లిపోవడంతో వరథ ఉధృతి పెరిగింది. ఈసందర్భంగా ప్రజలకు ఎలాంటి నష్టం జరుగకుండా అధికారులు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మండల అధికారులను ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశించారు. ఆయన వెంట స్పెషల్ ఆఫీసర్ కిష్టమూర్తి, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో విజయ, సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ తదితరులున్నారు.

పది రోజుల పాటు రైళ్ల రాకపోకలు బంద్..

తాళ్లపూస పెళ్ళిలో తెగిన ట్రాక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ తాళ్లపూసపెళ్లి రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ కొట్టుకుపోయిన ఘటనలో మరో 10 రోజులపాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది విజయవాడ నుంచి సికింద్రాబాద్ వెళ్లే రహదారిలో వయా డోర్నకల్ కాజీపేట మీదుగా వెళ్లే రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది కాజీపేట విజయవాడ మధ్య రోజుకు సుమారు 30 రైలు మరో ముప్పై గూడ్స్ రైలు ప్రయాణం చేయనున్నాయి ఇంటికన్నె తాళ్లపూస పెళ్లి సమీపంలో రైల్వే ట్రాక్ తీవ్ర నష్టం వాటిలో నేపథ్యంలో రైళ్ల రాకపోకలు పునరుద్ధరణ అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితిలో ఉంది. గత పది సంవత్సరాల క్రితం డోర్నకల్ పాపడపల్లి సమీపంలో రైల్వే ట్రాక్ కొట్టుకుపోయిన ఘటనలో ట్రాక్ పునరుద్ధరణకు పది రోజులు పట్టింది. ఇదే క్రమంలో మరో 10 రోజుల పాటు రైళ్ల రాకపోకలు జరగవని తెలుస్తుంది.

నెక్కొండలో నిలిచిన సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు

రైళ్ల రాకపోకలతో నిల్వడంతో అవస్థలు పడిన ప్రయాణికులు

నవతెలంగాణ-నెక్కొండ



మహబాబాద్ జిల్లా కేసముద్రం- ఇంటికన్నె మార్గంలో, కేసముద్రం -మహబూబాబాద్ మార్గంలో రైల్వే ట్రాక్ కింద కట్ట కొంతమేరకు కోట్టుకుపోవడంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో వరంగల్ మీదుగా విశాఖపట్నం వెలుతున్న సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు నెక్కొండ రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయింది. నెక్కొండలో రైలు సుమారుగా నాలుగైదు గంటల పాటు నిలిచిపోవడంతో రైలులోని ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. నెక్కొండలోని స్థానికులు ప్రయాణికుల అవస్థతలు చూసి ప్రయాణికులకు వెంటనే మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లను అందించి సహాయక చర్యల ఉపక్రమించారు. నెక్కొండలోని చల్లా గోదాముల యజమాని చల్లా శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో సిబ్బంది ప్రయాణికులకు స్నాక్స్, మంచినీరు అందించారు. కొన్ని గంటల నిలిచిపోయిన అనంతరం సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలును తిరిగి సికింద్రాబాద్ వైపు మళ్లించగా వెళ్లింది.

ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దష్ట్యా జిల్లాలో జల మాయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఖాళీ చేయించి సమీపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు పొంగి పొర్లుతు న్నాయని, తహసిల్దారులు, ఇరిగేషన్ అధికారులు ఎంపీడీవోలతో బందాలు ఏర్పాటుచేసి ఎలాంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3434, మొబైల్ నంబర్ 9154252936 కు జిడబ్ల్యూఎంసీలో టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980, 9701 999645, 9701999676 మొబైల్ నంబర్లు ఏర్పా టుచేసి 24 గంటలు పర్యవేక్షిస్తు ఫిర్యాదు అందిన వెంటనే ప్రత్యేక రెస్క్యు బృందాలచే సహాయక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

నిండిన చెరువులు, కుంటలు

నర్సంపేట-నెక్కొండ మధ్య పూర్తిగా స్తంభించిన రాకపోకలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల వ్యాప్తంగా శనివారం రాత్రి నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురవడంతో మండలంలోని చెరువులు కుంటలు మత్తళ్లు పోస్తున్నాయి. మండల కేంద్రంలోని కోపాకుల చెరువు,పాత మగ్దం పురం లోని ఊర చెరువు మత్తడి పోయడంతో నర్సంపేట -నెక్కొండ మధ్య పూర్తిగా రాకపోకలు నిలిచి పోయాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాత మగ్దంపురం సమీపంలోని లోలెవల్ కాజ్ వద్దకు చేరుకొని గంగమ్మకు కొబ్బరి కాయ కొట్టి, పసుపు, కుంకుమ చల్లి పూజలు చేశారు. లోలేవల్ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.భారీ వర్షాలకు మున్నేరు వాగు ఉదతంగా ప్రవహిస్తుంది.మండలంలోని కాల్ నాయక్ తండాలోని చింతలకుంట చెరువు కోతకుగురైంది. భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వరద తాకిడికి వరి పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.

వర్షాల పట్ల భయాందోళనకు గురి కావొద్దు

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి



జడివానతో ప్రజలు హైరానా పడవద్దు అని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా పరిష్కరించడానికి నేను ఉన్నానంటూ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ప్రజలకు ధైర్యాన్నిస్తూ ఆదివారం మండలంలో పర్యటించారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి, కిష్టపురం, మోరిపిరాల, మైలారం, తదితర గ్రామాల్లో పర్యటించి మత్తడి పోస్తున్న చెరువుల వివరాలను వాటి తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ప్రజల రాకపోకులకు అంతరాయం కాకుండా రోడ్డుకు అడ్డంగా పడే చెట్లను వెంటనే తొలగించాలన్నారు. గ్రామాల్లో విద్యుత్తు నిలిచిపోకుండా విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జాతీయ రహదారిపై భారీ చెట్లు పడిపోవడంతో జేసిబి సహాయంతో తొలగించారు. కార్యకర్తల గ్రామాల్లో రెన్ రెస్క్యూ టీంల ఏర్పడి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఆమెతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, నాయకులు నర్సిరెడ్డి, పల్లె మహేందర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు కట్టకు బుంగ

నవతెలంగాణ-పర్వతగిరి

మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద ఉధతి పెరిగి వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డి చెరువుకు గండి పడింది. మొదట దమ్మన్నపేట చెరువు నుండి భారీగా వరద ఉధృతి పెరగడంతో కోనారెడ్డి చెరువుకు నీటి సామర్థ్యం అధికం కాగా ఈ చెరువుకు గండి పడిందని స్థానికులు చెబుతున్నారు.ఈ చెరువు కట్ట గత నాలుగేండ్ల క్రితం కూడా బుంగపడి తెగిపోయింది. దీనికి గాను రూ.14కోట్ల వ్యయంతో రెండేండ్ల క్రితం అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టినా ఫలితం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు కట్ట పూర్తిగా మరమ్మతు కాకముందే మళ్లీ బుంగ పడడంతో ప్రజలు, రైతులు, మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం చెరువులో నీరు ఎక్కువ లేకపోవడంతో ఎగువ వరద ఉధతి తక్కువ ఉండడంతో ప్రమాద స్థాయి తక్కువే ఉందని చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి బుంగను పరిశీలించి చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

రావూరు మీదుగా బస్సును పునరుద్ధరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని రావూరు మీదుగా బస్సును పునరుద్దరించాలని కోరుతూ ఆదివారం స్థానికులు గ్రామంలో బస్సును ఆపి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోత్యతండా, సీత్యతండా, ఏకేతండా, కొత్తూరు ప్రయాణికులు బస్సు రావూరు నుంచి రాకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వారు హనుమకొండ డిపోకు చెందిన బస్సును ఆపారు. కల్లెడ పాత బ్రిడ్జి మీద నుండి నీరు ఉధతంగా ప్రవహించడంతో బస్సులను రావూరు నుండి నడిపిస్తున్న డ్రైవర్లు ప్రతిరోజు ఈ రూట్‌లోనే నడపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఏండేండ్లుగా డిపో మేనేజర్, డిపో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా బస్సులను మాత్రం పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతగిరి సీఐ రాజగోపాల్ గ్రామస్తులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం సంబంధిత డిపో మేనేజర్‌తో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు.

కుంట కట్టకు మరమ్మత్తులు

నవతెలంగాణ-పర్వతగిరి



మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని చౌటపల్లి శివారు హట్యాతండాలో ప్రమాదకరంగా ఉన్న చొక్కోని కుంట కట్టను తహసిల్దార్ టి వెంకట స్వామి ఆదివారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. భారీ వర్షాల కట్ట తెగిపోయే స్థితిలో ఉండగా వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో ఇసుక బస్తాలను అడ్డుగా వేయించి ప్రమాదాన్ని నియంత్రణ చేశారు. దీంతో తహసీల్దార్‌కు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. అందువలన ప్రజలు మరియు రైతులు అత్యవసరం అయితేనే ఇంటి నుండి బయటకు రావాలని, విద్యుత్ స్తంభాలు తాకరాదు, చెట్ల కింద, శిధిలా భవనాల కింద లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదన్నారు. అత్యవసర సమయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇస్తే అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపడతారని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే, నా డైలీ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్‌కి కాల్ చేస్తే నా వ్యక్తిగత సహాయక సిబ్బంది మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయక చర్యలు తీసుకునే విధంగా కషి చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

సహాయక చర్యల్లో ముందుండాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద, కమీషనర్ అంబర్‌కిశోర్ ఝూ

నవతెలంగాణ-నెక్కొండ



లోతట్టు ప్రాంతాల్లో వరద ఉధృతి తీవ్రంగా ఉన్నందున ప్రజలందరూ ఎక్కడికక్కడే ఇళ్లలోనే ఉండాలని,వర్షాలు, వరదల తీవ్రత తగ్గితేనే ఇళ్లనుండి బయటకు రావాలని, గ్రామాల ప్రజలు సైతం సహాయక చర్యల్లో భాగస్వామలు కావాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం వెంకటాపురం వరదల్లో చిక్కుకున్న ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో కలెక్టర్ సత్యశారద, పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝూతో భారీ వర్షాల తీవ్రతపై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్, కమీషనర్ విలేకరులతో మాట్లాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటాపురం బస్సు ప్రయాణికులను రిస్కు చేసి ప్రయాణికులను సురక్షితంగా అధికారులు తీసుకురావడం అభినందనీయమన్నారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదం జరిగిన, ప్రమాదం పొంచి ఉన్న వెంటనే సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీస్‌శాఖతో సమన్వయం చేసుకుంటూ ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు టీంలు ఏర్పడి సహాయక చర్యలు చేపట్టడంతోపాటు అప్రమత్తం చేస్తున్నారు. చెన్నారావుపేట, పాకాల చెరువుల వద్ద నీటి ప్రవాహం కొనసాగుతుండగా అప్రమత్తమై అధికారులు చర్యలు చేపడుతున్నారు. కమీషనర్ అంబర్ కిశోర్ ఝూ మాట్లాడుతూ నిన్నటినుండి పోలీసులను అప్రమత్తం చేస్తూ లోతట్టు ప్రాంతాల్లో వరదల పరిస్థితులపై సమీక్షిస్తున్నాం. వరదలపై ప్రమాదాలను నివారించేందుకు పోలీసులను మందస్తుగా ప్రమాద ఘటన స్థలాల వద్ద మోహరిస్తున్నామని తెలిపారు. సీటిలో వరదల కారణంగా ట్రాఫిక్‌ను మరిలిస్తున్నాం. రిస్కు టీంలు సైతం అందుబాటులోకి తేవడంతోపాటు పడవలను సైతం అందుబాటులోకి తెచ్చాం. పోలీసులు అధికారులు రోడ్లమీదకు వచ్చి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వెంకటాపురం ఘటనపై న్ని రాత్రినుండి సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ పోలీసులు అక్కడే ఉండి సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. సమావేశంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, చల్లా పాపిరెడ్డి, ప్రభాకర్, విజయ్, సుధాకర్, అన్వర్, మహిపాల్‌రెడ్డి, ప్రశాంత్, శివకుమార్ తదితరులున్నారు.

జోరు వానతో రాయపర్తి మండలం జలమయం

- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు
- పలుచోట్ల నిలిచిపోయిన రాకపోకలు
- ఇల్లు కూలి వ్యక్తికి గాయాలు
- క్షతగాత్రుని స్ట్రక్చర్ పై మత్తాడి దాటించిన గ్రామస్తులు

నవతెలంగాణ-రాయపర్తి



గత రెండు రోజులుగా కురుస్తున్న జోరువానతో పలుచోట్ల ప్రజల రాకపోకలు స్తంభించిపోయాయి.. వ్యవసాయానే నమ్ముకున్న రైతన్నలు కురుస్తున్న వర్షానికి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్ష భావం కారణంగా ఆదివారం రాయపర్తి, సన్నూరు, కష్టాపురం, మోరిపిరాల, కాట్రపల్లి, బురహాన్ పల్లి, కొండూరు, కొలనుపల్లి గ్రామాలలో చెరువులు మత్తడి పోస్తూ పరవళ్ళు తొక్కుతున్నాయి. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై పలుచోట్ల చెట్లు కూలిపోవడంతో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచి పోయాయి వెంటనే స్పందించిన పోలీస్ శాఖ అధికారులు జెసిబి సహాయంతో చెట్లను తొలగించారు. కాట్రపల్లి గ్రామంలోని వర్షానికి గుర్రపు సమ్మయ్య రేకుల ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో కూలిన ఇంట్లో సమ్మయ్యతో పాటు ఇంటి పక్క వ్యక్తి యాకూబ్ అందులోనే ఉండడంతో యాకుబ్ చేతికి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. యాకుబ్ ను ఆసుపత్రికి తరలించేందుకు వచ్చిన అంబులెన్స్ గ్రామంలోని చింతల చెరువు మత్తడి భారీగా ప్రవహించడంతో అంబులెన్స్ గ్రామంలోకి రాలేక పోయింది. దాంతో యాకుబ్ ను ఆటోలో మత్తడి వరకు తీసుకువెళ్లి స్ట్రక్చర్ పై గ్రామస్తులు మత్తడి దాటించి అంబులెన్స్ ఎక్కించారు. స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై శ్రావణ్ కుమార్, కిషన్ ఎంపీడీఓ, విద్యుత్ శాఖ ఏఈ రవళి ఎప్పటికప్పుడు వర్షాభావంతో గ్రామాల్లో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకొని ప్రజలకు ఇబ్బందులు కాకుండా సకాలంలో పరిష్కరిస్తున్నారు.

ఉప్పొంగుతున్న వాగులు

జలదిబ్బంధంలో పలు గ్రామాలు

నవతెలంగాణ-ఏటూరునాగారం(ఐటిడిఏ)



ఏజెన్సీలోని గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు వర్షాలతో అతలాకుతలం అవుతున్నారు. భారీవర్షాలతో మండలంలోని జంపన్న వాగు, దయ్యాలవాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఐదు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకపోయి బాహ్య ప్రపంచంతో తాత్కాలిక సంబంధాలు తెగి పోయాయి. ఎలాంటి రవాణా మార్గం లేక, వాగు దాటలేక గ్రామాల్లోనే బిక్కు బిక్కుమంటు కాలం వెళ్లదిస్తున్నారు. ఎలిశెట్టిపల్లి, కొండాయి, మల్యాల, కొత్తూరు, గోవిందరాజుల కాలనీలోని ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో చెట్లు విరిగి కరెంటు స్తంభాల మీద పడడంతో విద్యుత్ వైర్లు సైతం తెగిపోయి గ్రామాలు అందకారంలో మిగిలి పోయాయి. రాత్రి వేళలో సైతం విద్యుత్ సరఫరా లేకపోవడంతో ట్రాన్స్‌కో సిబ్బంది రేయిబవళ్లు కష్టపడి విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. మరికొన్ని చోట్ల స్తంభాలను పునరుద్ధించాల్సి ఉంది.

నిండుకుండలా చెరువులు

మండలంలోని చెరువులు నిండుకుండలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఓంపెల్లి చెరువు నిండి మత్తడి పడింది. కొండాయిలోని కర కట్టకు గండి పడి వరద నీరు పెద్ద ఎత్తున గ్రామాలైన కొండాయి, మల్యాల వైపు ప్రవహిస్తుంది. గత ఏడాది చేదు జ్ఞాపకం మరవకముందే మళ్లీ వర్షాలు పెద్ద ఎత్తున రావడంతో కొండాయి, మల్యాల, గోవిందరాజు కాలనీ ప్రజలు భయాందోళనతో వణికి పోతున్నారు. అటూ మేడారం, ఇటూ ఏటూరు నాగారం వైపు రవాణా మార్గం లేక చుట్టూ వరద నీరు ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందని జంకుతున్నారు. మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు కరకట్ట గండి పడిన విషయాన్ని అధికారులకు సమాచారం అందజేశారు.

నిలిచిపోయిన రవాణా

ఏటూరునాగారం-వరంగల్ మధ్యలో రవాణా నిలిచిపోయింది. ఇటు మేడారం వైపుం వెంగళాపురం, తాడ్వాయి-మేడారం మధ్యలో భారీ వక్షాలు పడడంతో ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. తాడ్వాయి నుంచి పస్రా మధ్యలో జలగలంచ వద్ద రోడ్డు కోతకు గురికావడంతో బస్సులు నిలిపివేయడంతో ఏటూరునాగారం బస్టాండ్‌లోనే ఉదయం నుంచి రాత్రి వరకు ఇక్కడే ఉన్నాయి. ప్రయాణికులు సైతం నానా అవస్థలు పడ్డారు. బస్టాండ్‌లో సేద తీరుతూ ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు సైతం ప్రయాణాన్ని వాయిదా వేసుకొని వెనుదిరిగారు. ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు, కండాక్టర్లు సైతం బస్టాండ్‌లో తలదాచుకున్నారు. కటక్షపూర్ వద్ద ఏటూరు నాగారం వైపు వచ్చే బస్సులు, ప్రైవేటు వాహనాలం సైతం గుడెప్పాడ్ మీదుగా మళ్లించారు.

ముంపు ప్రజల తరలింపు

మంలంలోని బూటారం గ్రామానికి చెందిన సుమారు 200ల మంది ప్రజలను పునారావ కేంద్రాలకు తరలించినట్లు తహశీల్దార్ జగదీష్, ఎంపీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. బూటారం వెంట ఉన్న జంపన్నవాగు ఉధృతంగా ప్రవహించడంతో ఎక్కడ గ్రా మంలోకి వస్తుందని ముందస్తుగా జిల్లా ఉన్నతాధికారుల మేరకు ప్రైవేటు వాహనాల్లో క్రాస్‌రోడ్డులోని గిరిజనభవనం పునరావాస కేంద్రానికి తరలించారు. వారికి భోజనం ఇతర సౌకర్యాలను కల్పించారు. వదర తగ్గే వరకు ఇక్కడే బస చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం గ్రేటర్ పరిధిలోని పలు ముంపు ప్రాంతాలను మేయర్ గుండు సుధారాణి, ఎం పి డాక్టర్ కడియం కావ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులు వరంగల్ తూర్పు నియోజ కవర్గంలోని బిఆర్ నగర్, ఎం ఎస్ నగర్, ఎన్టీఆర్ నగర్, అండర్ బ్రిడ్జ్, తెలంగాణ కాలనీ, ప్రాంతాల్లో పర్యటించారు.భారీ వర్షాలు ఉన్నందున అత్యవ సరమైతే తప్ప బయటికి రాకూడదని వారు తెలిపారు. అతి భారీ వర్షాల నేపద్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు జిడబ్ల్యూఎంసీ సిబ్బంది క్లియర్ చేయాలని, విద్యుత్ సరఫరా తాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచామని అన్నారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు.

సీపీఎస్ యూపీఎస్ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ

నవతెలంగాణ- ములుగు



సిపిఎస్ రద్దు కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 1పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహం ముందు నినాదాలు ఇచ్చిన అనంతరం మహాత్మాగాంధీ విగ్రహం నుండి బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సిపిఎస్, యుపిఎస్ పెన్షన్ విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై ఐక్య పోరాటాలకు మేమంతా సిద్ధంగా ఉన్నామని రాబోయే రోజులలో సిపిఎస్ ను రద్దుచేసి యుపిఎస్‌ని దిక్కరించి పాత పెన్షన్ ని సాధించేవరకు పోరాడుతామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ సంఘాల జేఏసీ జాయింట్ కన్వీనర్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, జేఏసీ కో కన్వీనర్ లు సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ప్రధాన కార్యదర్శి మంకిడి రవి, తో టీఇఏ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, టిటియు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, టిపిడిఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, ఎస్సి ఎస్టియు జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక సునీల్ నాయక్, ప్రధాన కార్యదర్శి కుమార్ పొద్య, ఆదివాసి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, కార్యదర్శి అల్లెం జగ్గారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాల్తియ సారయ్య, బాసాని రామ్మూర్తి, టీఎస్ మెసా జిల్లా అధ్యక్షులు మక్బూల్ పాషా, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సర్వాన్ కుమార్, ఫారెస్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు సూరయ్య, నరహరి, ఎడ్యుకేషన్ డిపార్మెంట్ ఉద్యోగుల సంఘం నాయకులు తిరుపతి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు బిక్షపతి, సమ్మయ్య పాల్గొన్నారు.

టిజిఈజేఏసీ ఆధ్వర్యంలో...

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సిపిఎస్)ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ (టీజీఈ జేఏసీ) ములుగు జిల్లా ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ పెన్షన్ విగ్రహ దినాన్ని ఉద్దేశించి టీజీఈ జేఏసీ చైర్మన్ పోలు రాజు, వివిధ సంఘాల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టియు టిఎస్ అధ్యక్షులు ఎస్. సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, సిపిఎస్ ఈయు అధ్యక్షులు అన్నవరం రవికాంత్, పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి, టి టి య అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కోరగాట్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

నవతెలంగాణ-ములుగు

సెప్టెంబర్ 2న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉదతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు అనే ఉద్దేశంతో పాటు జిల్లా యంత్రాంగం అంతా సహాయక చర్యలలో నిమగ్నం అయినందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యాదవిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.



ముంపు బాధితులకు ఆహారం అందించిన నవ దంపతులు

నవతెలంగాణ-కాశిబుగ్గ


ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలో నీట మునిగిన చాకలి ఐలమ్మ నగర్ గుడిసె వాసులకు ఆదివారం నవ దంపతులు ఆహార ప్యాకెట్లు అందించారు. ఆశ్రమ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దుస్సా విఘ్నేశ్ వివాహము రెండు రోజుల క్రితం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన గుండు మేఘనతో జరిగింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఐలమ్మనగర్‌లోని సుమారు 100 కుటుంబాల ఇళ్లలోకి నీరు చేరి నిత్యవసర సరుకులు మొత్తం తడిసాయి. దీంతో విషయం తెలిసిన విఘ్నేష్- మేఘనా దంపతులు బాధిత కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో ఆశ్రమ స్వచ్ఛంద సంస్థ వైస్ చైర్మన్ గుండు రవి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు గోరంటాల రాజు, గుండు కామేశ్వర్, కోట విజయ్ కుమార్, జీవన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



చెట్టును తొలగించిన పోలీసులు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కట్ర్యాల జాతీయ రహదారిపై భారీ వర్షానికి ఆదివారం విరిగిపడిన చెట్టును పోలీసులు గ్రహించి వెంటనే తొలగింపు చర్యలు చేపట్టారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఎస్సై రాజు మరియు పోలీసు సిబ్బంది తో కలిసి రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న చెట్టును తొలగించారు.



ముంపు ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి

జెడ్పీ సీఈవో రాంరెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి


పర్వతగిరి మండలంలోని సమస్యాత్మక, ముంపు ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు.గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో ముంపు, సమస్యాత్మక ప్రాంతాలను ఆదివారం మండల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా వెంటనే ప్రత్యామ్నాయ చర్యలను ముందస్తుగానే తీసుకోవాలని సంబంధిత మండల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఎస్. రఘు, అశోక్, మాధవుడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరం అయితేనే బయటకు రావాలి..

ఎస్సై ప్రశాంత్ బాబు

నవ తెలంగాణ-నల్లబెల్లి



మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెరువులు, కుంటలు మత్తడులు వస్తున్నాయి అత్యవసరమైతేనే బయటకు రావాలని ఎస్సై ప్రశాంత్‌బాబు అన్నారు. చెరువులు మత్తడులు పోస్తుండగా, వరదలలో ప్రజలు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చ రించారు. ప్రమాదం ఎలా జరుగు తుందో ఊహించలేం శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఎడతెరిపిలేని వర్షాలకు వరదలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున వరద ప్రాంత ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

సోమవారం | ఆగస్టు 2, 2024 | www.navatelangana.com

వరద ముంపులో ఎస్ డబ్ల్యూఆర్ మహిళా డిగ్రీ కళాశాల



నవతెలంగాణ-వరంగల్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కార ణంగా వరంగల్ లోని నాయుడు పెట్రోల్ పంప్ వద్దగల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో వరద నీరు చేరి విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నట్లు సమాచారం అందిన వెంట నే జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గ్రేటర్ వరంగల్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి కళాశాలను సందర్శించారు.రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఆవరణ మొత్తం వరద నీటితో ఉన్నట్లు గమనించి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులను హసన్‌పర్తిలోని వినూత్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలకు తరలించాలని ఆదేశిస్తూ కలెక్టర్, ఎంపీ స్వయంగా పర్యవేక్షించారు.ఈ కా ర్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొన్నారు.



ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో తరలించాలి

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క

కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

అధైర్య పడొద్దు అండగా ఉంటామని ముంపు ప్రాంతాల ప్రజలకు మంత్రి సీతక్క భరోసా కల్పించారు.గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల తో ములుగు జిల్లా వ్యాప్తంగా ముప్పు ప్రాంతాల్లో కటాక్షపూర్, లక్నవరం, తడ్వాయి, మేడారం, తదితర గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ గ్రామీణాభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదివారం పర్యటించారు. రహదారి పై పడిన భారీ చెట్ల ను జేసీబీ సాయంతో తొలగించారు. అదేవిధంగా తాత్కాలిక రోడ్డు వేపించి ప్రయాణం కు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను అదేశించారు. భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు, అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు పార్టీ శ్రేణులు , ప్రజలకు అందుబాటులో ఉండాలని సాయక చర్యల్లో పాలు పంచుకోవాలని జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన సీతక్క

ములుగు మండలంలోని దేవనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కునవేని వెంకటమల్లు మృతి చెందగా మంత్రి సీతక్క ఆదివారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన కడారి సోమక్క ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

- 30కుటుంబాలు పునరావాస కేంద్రానికి తరలింపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్, సాయి గణేష్ కాలనీ, చాకలి ఐలమ్మ నగర్ మరియు వివేకానంద కాలనీ, పద్మ నగర్, మణికంఠ కాలనీ 37వ డివిజన్ పరిధిలోని గిరి ప్రసాద్ నగర్ తదితర ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్, వరంగల్ తహసిల్దార్, ఏనుమాముల సీఐ, తదితరులు ముంపు ప్రాంతాలను సందర్శించి ప్రజలకు తగిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రానికి తరలింపు :

37వ డివిజన్ పరిధిలోని గిరిప్రసాద్ నగర్ ను ఆదివారం కార్పోరేటర్ భోగి సువర్ణ సురేష్ సందర్శించారు. గత మూడు రోజుల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా నీట



మునిగిన 30కుటుంబాలను గిరి ప్రసాద్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి అందించిన ఆహార ప్యాకెట్లను బాధితులకు అందజేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ ముంపు ప్రాంత ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్లెడ ఎస్సీ కాలనీలోకి వరద నీరు



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి రిజర్వాయర్ గొలుసు కట్టు చెరువులు కల్లెడలో ఊరచెరువు నింపడానికి ఎస్సారెస్పీ కాలువలు అన్యాక్రాంతం కావడం తో భారీ వర్షానికి గ్రామం లోని ఎస్సీ కాలని మీదుగా వరదలు వస్తున్నాయి. గ్రామంలో ఎస్సారెస్పీ కాలువను కొంతమంది కబ్జా చేసిన పెద్దమనుషుల పాపం ఎస్సీ కాలనీ పై కల్లెడ గ్రామస్తుల పై పడిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువను పూర్తిగా మూసివేసి పైపులు వేయడంతో పై నుండి వచ్చే వర్షపు నీరు రోడ్డుపై చేరుకోని పీఏసిఎస్ వెనుక వైపు ఉన్న కాలనీ లోకి చేరింది.ఈ సందర్భంగా కల్లెడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోల రమేష్, వడ్లకొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాలని లోని అన్ని వాడలు పరిశీలించి సంబంధిత అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు దష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా కల్లెడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోల రమేష్ మాట్లాడుతూ పాత ఎస్సారెస్పీ కాలువను ప్రక్షాళన చేసి అండర్ గ్రౌండ్ లో వేసిన పైపులైన్ లను తీసివేయాలని గ్రామంలోకి వర్షపు నీరు వరద రాకుండా మండల ప్రత్యేక అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి వడ్లకొండ మల్లయ్య బావి వద్ద నుండి కల్లెడ చెరువు లోకి కాలువను తవ్వి నీరు వెళ్లేలా చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

పరవళ్లుతొక్కుతున్న చెరువులు

నవతెలంగాణ-నల్లబెల్లి

ఎడతెరిపిలేని వర్షాలతో నల్లబెల్లి మండ లంలోని చెరువులు పరవళ్లు తొక్కు తున్నాయి. మండ లంలోని రంగయ్య చెరువు, వెంకట పాలెం చెరువు మత్తడి ఉధృతంగా ప్రవహి స్తుంది. చెరువులు మత్తడులు పోయడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

బల్దియాలో నేటి ప్రజావాణి రద్దు

జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

నవతెలంగాణ-వరంగల్

జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు జీడ బ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలు గకుండా జిల్లా యంత్రాంగం సహాయక చర్యల లో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలి పారు.ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు బల్దియా కార్యాలయానికి రాకూడదని ఆమె ప్రకటనలో తెలిపారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రజలు ప్రయాణాలు మానుకోవాలని సూచించారు. పొంగే వాగులు, రహదారులు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. శిథిలావస్థలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ప్రజలకు కలెక్టరేట్ లో 24 గంటలు పనిచేయు విధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూమ్ నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు.

మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు

ఎస్సై ప్రసాద్
నవతెలంగాణ-టేకుమట్ల

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, వాగులు వర్షం నీటితో నిండి ఉంటాయి కనుక మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదని స్థానిక ఎస్సై ప్రసాద్ అన్నారు. మండల ప్రజలు ఎవ్వరు కూడ సాహసించి వాగులు దాటకూడదని, రైతులు పంట పొలాలకు వెళ్లినప్పుడు కరెంటు, విద్యుత్ మోటార్లను, స్తంభాలను ముట్టుకోకూడదని ఎవరైనా ఆపదలో చిక్కుకుంటే స్థానిక పోలీసులకు సమాచారం అందజేయాలని ఆయన సూచించారు.

పజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ సత్యనారాయణ స్వామి
నవతెలంగాణ-గణపురం

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. మరో రెండు రోజులపాటు మండలంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శిథిలమైన పాత ఇళ్లలో ఉండవద్దని చెరువులు కాలువల వద్దకు వెళ్ళవద్దన్నారు. గౌడ కులస్తులు తాటి చెట్లు ఎక్కేందుకు వెళ్ళవద్దని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఉండరాదని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లడ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004251123, గణపురం తహసీల్దార్ కార్యాలయం నెంబర్ 9849081855కు సమాచారమివ్వాలని అన్నారు.

అధికారులను సంప్రదించాలి :

తాసిల్దార్ విజయలక్ష్మి
నవతెలంగాణ-టేకుమట్ల

రానున్న మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించడం జరిగిందని, ఎవరైనా ఆపదలో చిక్కుకుంటే మండల కేంద్రంలోని అధికారులను గాని, కాల్‌సెంటర్ నెంబర్ 7995059388కు గాని సమాచారం అందించాలని తాసిల్దార్ విజయలక్ష్మి మండల ప్రజలకు ప్రకటనలో సూచించారు.

విద్యుతు సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి మహాదేవపూర్ నుండి కాటారం మధ్య 33 బై 11 విద్యుత్తు వైర్లు తెగిపోయాయి. దీంతో మహాదేవపూర్ మండలానికి సాయంత్రం వరకు విద్యుత్తు అంతరాయం ఏర్పడింది మహాదేవపూర్ మండల విద్యుత్ ఏఈ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి తెగిపోయిన వైర్లు గుర్తించి సాయంత్రం ఐదు గంటలకు విద్యుత్ మరమ్మతులు చేపట్టారు. అనంతరం మండల ప్రజలకు విద్యుత్తు అంతరాయం లేకుండా చూశారు.

అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్

జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 2 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మహదేవపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ప్రలాద్ రాథోడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరు కూడా ఇండ్లలో నుండి బయటకు రాకూడదని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరూ ఉండకూడదని, ఎవరూ కూడా గోదావరి తీర ప్రాంతాలకు వెళ్ళకూడదని సూచించారు. మత్స్యకారులు చేపలు పట్టుటకు చెరువులు, వాగుల వద్దకు వెళ్ళకూడదని, తదితర సూచనలు చేశారు. అత్యవసర సేవల కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కాల్ సెంటర్ నెంబర్స్ 7995005027, 9110780905కు సమాచారం అందించాలని కోరారు.

వాగు ఉధృతం.. ప్రజలు వెళ్లొద్దు

నవతెలంగాణ-మహాదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోవిస్తారంగా కురుస్తున్న వర్షాలతో చంద్రుపల్లి గ్రామ పంచాయతీ అన్నారం, చంద్రుపల్లి మార్గమధ్యలోని వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పశువుల కాపారులు , రైతులు అటు వైపు వెళ్ళకూడదని అన్నారం తాజా మాజీ ఎంపీటీసీ దుర్గయ్య చంద్రుపల్లి మాజీ తాజా సర్పంచ్ జాడి సురేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రజలను కోరారు.

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
నవతెలంగాణ-మల్హర్‌రావు

భారీ వర్షాల దృష్ట్యా పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం తెలిపారు. భారీ వర్షాలు వరద నీటి ప్రవాహాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల కు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని జి ల్లాల కలెక్టర్ల, జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



వాగులు చెరువుల నీరు చేరే అవకాశం ఉన్న లోతట్టు గ్రామాల ప్రాంత ప్రజలను గుర్తించి సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యుత్, నీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేయాలని అన్నారు. చెరువులు, కాలువలు, కుంటల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలని తెలియజేశారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నచోట జాగ్రత్త వహించాలని అన్నారు. గోదావరినది పరివాహక ప్రాంతాల్లో, కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను, మేకలను మేపడానికి చేపలు వేటకు గాని ఎవరు వెళ్ళవద్దని కోరారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్త కుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసు కోవడం జరుగుతుందని పలు సూచనలు చేశారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెలు దేశానికి పట్టుగొమ్మల్లాంటివి. ఒకప్పుడు పట్టణాలకు మాత్రమే పరిమిత మైన డంపింగ్ యార్డులు గత కొన్నేళ్లుగా గ్రామాలకు విస్తరించాయి. పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేందుకు గత ప్రభుత్వం పల్లెల్లో డంపింగ్ యార్డులు నిర్మించింది. స్వచ్ఛత కోసం నిర్మించిన అవి నిర్వహణ కొరవడి అలంకార ప్రాయంగా మారుతున్నాయి. మండలంలో కొన్నిచోట్ల మొక్కు బడి చర్యల కింద వాటి నిర్వహణ కొనసాగుతుంది. దీంతో గ్రామాల్లో అనుకున్న లక్ష్యం నీరుగారిపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని డంపింగ్ యార్డుల నిర్వహణపై దష్టి సారించాలని కోరుతున్నారు. చెత్త సేకరణ కోసం పంచాయతీలకు ఆటోలు, ట్రాక్టర్లు సైతం అందజేశారు. తడి, పొడి చెత్త సేకరణకు గతంలో పలు చోట్ల రెండు రంగుల చెత్త బుట్టలు సైతం పంపిణీ చేశారు. అంత వరకు బాగానే ప్రస్తుతం ఆ విధానం ఎక్కడో చోట తప్ప, మిగతాచోట్ల సరిగా అమలు కావడం లేదు. యార్డుల నిర్వహణ సైతం మొక్కుబడిగా సాగుతుంది. ఎక్కడ కూడా తడి, పొడి చెత్తను వేరుగా సేకరించడం లేదు. ఫలితంగా రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డు7లు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం పంచాయతీల్లో నిధులు, సిబ్బంది తక్కువగా ఉండడంతో



యార్డుల నిర్వహణ ఇబ్బందికరంగా ఉంటుందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

మండలంలో మొత్తం 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.అన్నింటిలో జాతీయ రూర్బన్, ఉపాధిహామీ పథకం నిధుల కింద రూ.2.50లక్షల వరకు వెచ్చించి డంపింగ్ యార్డులు నిర్మించారు. ఆయా గ్రామాల్లో తడి,పొడి చెత్తను వేరుగా సేకరణ చేసి యార్డులలో తడి చెత్తతో వర్మీ కంపోస్టు ఎరువు తయారీ చేయాలనే విధానం ఉండేది. అలా తయారు చేసిన ఎరువును అదే గ్రామంలో మొక్కలకు వినియోగించేవారు. మిగిలినది విక్రయించి వచ్చిన డబ్బును పంచాయతీ ట్రాక్టర్లు, ఆటోల ద్వారా ఇళ్ల వద్ద నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలి. అక్కడ తడి, పొడి, ప్లాస్టిక్, గాజు, పాతదుస్తులు, తదితర ఇతర వ్యర్థాలను వేరుచేయాలి. ప్రస్తుతం పంచాయతీల్లో నిధుల కొరత, సిబ్బంది కొరత ఉండడంతో ఆ నిబంధన చాలా వరకు కనిపించడం లేదు. ప్రతి రోజు ఇళ్ల వద్ద నుంచి సేకరించే చెత్త, ప్లాస్టిక్, ఘన వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను గ్రామాల శివారుల్లో, అటవీ ప్రాంతాల్లో పడేస్తున్నారు. అనంతరం వాటిని తగలబెడుతున్నారు. దీంతో వాయు కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. అటవీ, నిర్మానుష్య ప్రదేశాల్లో చెత్తపారబోయడం, కాల్చివేయడం తో మూగజీవాలు వాటిని తిని అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది.

తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : పీఆర్‌టీయూ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్ అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్స్ కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా వారు మాట్లాడారు. కొత్త పెన్షన్ విధానమనేది ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. 30 సంవత్సరాల పైబడి ఉద్యోగం చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఈ కొత్త పెన్షన్ విధానం ద్వారా ఆత్మన్యూనతా భావనలో మగ్గుతున్నారని అన్నారు. మరణిం చినట్లయితే కుటుంబం మొత్తం రోడ్డు మీద పడే



అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగపరంగా జీవించే హక్కును కాల రాస్తున్నాయని అన్నారు. తక్షణమే సీపీఎస్, యూపీఎస్ విధానాలను రద్దుపరిచి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వం ఎలక్షన్ ముందు మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కురసం అశోక్ కుమార్, అనిల్, జిల్లా బాధ్యులు ఎల్కటి శరత్, స్వర్గం సతీష్ చింతల వెంకటేష్, ఉద్యోగ ఉపాధ్యాయ పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

9
నవతెలంగాణ
మహబూబాబాద్
సోమవారం సెప్టెంబర్ 02, 2024 www.navatelangana.com

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు

ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గత రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో నియోజవర్గంలో పర్యటించారు. ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి, పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, కుంటలు, వాగులు వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్ళవద్దని, పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని వాహనదారులు వర్షం కురుస్తున్న నేపథ్యంలో రోడ్డుమీద వరద ప్రవహిస్తున్న దగ్గర జాగ్రత్త తీసుకోవాలని, శిధిలా వ్యవస్థలో ఉన్న ఇంటిని కాళీ చేయించాలని, మంచినీరు కలుషితం కాకుండా గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నీటిపారుల శాఖ అధికారులు చెరువులు, కుంటలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే ఎస్ఎస్వి రెడ్డి ఆదేశించారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ పీ. శాంతికుమార్



నవతెలంగాణ- తొర్రూరు

భారీగా వర్షాలు పడుతున్నందున్న పట్టణ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి..అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దు అని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ సూపర్ సైక్లోన్ అకాల వర్షాల వలన రోడ్లపై విరిగిపడ్డ చెట్లను జెసిబి సహాయంతో క్లియర్ చేయించమన్నారు. ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం రాకుండా ఆరో వార్డ్ మరియు 13వ వార్డులో రోడ్డు మీద పడ్డ చెట్లను జెసిబి సహాయంతో తీసివేశామన్నారు. నీళ్లు నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటర్ పంపు లోకి పోయే విధంగా చేశామన్నారు. కూలిపోయే పరిస్థితిలో ఉన్న నివాసం ఉంటున్న వాళ్లను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. రైతులు ఎవరు వర్షం పడుతున్నఅప్పుడు చెట్లు కింద ఉండొద్దు అని వర్షాకాలంలో కరెంట్ పోల్స్ కానీ ఏలాంటి ఎలక్ట్రికల్ వస్తువులను ముట్టుకోవద్దన్నారు.వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతున్న నేపథ్యంలో రైతులు, ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు.రైతు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని వర్షం పడడంతో చిన్న పిల్లలు సరదాగా ఆట ఆడడానికి బయటకు వెళ్తుంటారు, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని, చెరువులలో చేపలు పట్టే వారు చెరువుల లోకి వెళ్ళకూడదని తెలిపారు.వాహన దారులు వెళ్లే క్రమం లో స్లిప్ అయ్యే అవకాశము ఉంటుంది, కావున హెల్మెట్ తప్పకుండా ధరించాలి అని అన్నారు..అలాగే రోడ్ పై లోతట్టు వాటర్ ఉన్న దాటే క్రమం లో ఒక్కసారి ఓక కర్రతో లోతు చూసిన తర్వాతే వాహన దారులు వెళ్లాలి..ఉరుములు మెరుపులు వచ్చే క్రమం లో చెట్ల వద్ద రైతులు నిలుచోవద్దు,ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలి..ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, బిల్ కలెక్టర్లు వెంకట్రా%శీ% నరసయ్య , శంకర్, ప్రశాంత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు సురక్ష ప్రాంతాల్లో ఉండాలి

మండల స్థాయి అధికారులు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతంలో ఉండాలని తాసిల్దార్ కోడి చింతల రాజు ఎస్సై చిర్ర రమేష్ బాబు ఎంపీడీవో బాలరాజు అన్నారు మండలంలోని శనివారం ఆదివారం కురిసిన వర్షాలకు నీరు ఉదతతో ప్రవహిస్తున్న క్రమంలో ఆదివారం పరిశీలించి తగు సూచనలు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులపాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామాలలో ప్రవేశించి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లు చేస్తూ ప్రజలకు సూచనలు అందిస్తూ అవసరం ఉన్నచోట వారికి సౌకర్యాలు కల్పిస్తూ ప్రజలను ఇబ్బందుల నుండి కాపాడుతున్నట్లు తెలిపారు ప్రజలు అప్రమత్తంతో ఉండాలని రోడ్లపైకి రాకూడదని అన్నారు ఏదైనా సమస్య ఉంటే సమస్యతో శాఖ అధికారులకు తెలుపలని అన్నారు.

అత్యవసరం ఉంటే తప్ప ప్రజలు బయటికి రాకూడదు

తొర్రూరు డిఎస్పి సురేష్

నెల్లికుదురు ఎస్ఐ చివర రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

అత్యవసరం ఉంటే తప్ప మండల ప్రజలు రోడ్లపైకి రాకూడదని తొర్రూరు డిఎస్పి సురేష్ అన్నారు నెల్లికుదురు మండలంలోని తొర్రూర్ సిఐ జగదీష్ నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు తో కలిసి ఆదివారం మండలంలోని రోడ్డం వద్దకు వెళ్లి పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులపాటు కురుస్తున్న వర్షాలకు ఉదతంగా నీరు ప్రవహిస్తున్నందున వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి అని అన్నారు అలాంటి సమయంలో ఎవరు కూడా బయటికి రాకూడదని అన్నారు ప్రమాదంలో చిక్కుకునే సమయం ఉందని ఎవరు కూడా రావద్దని తెలిపారు మండలంలోని ఆఖరి వాగు రావిరాల ఆలేరు వావిలాల వద్ద ఉన్న రోడ్డం వద్దకు వెళ్లి వచ్చిపోయే వాహనాలకు తగ సూచనలు చేస్తూ ప్రజలకు తగు సలహాలు ఇస్తూ ఎవరిని కూడా ఇబ్బందులు కాకుండా ఉండే విధంగా నిర్వహించినట్లు తెలిపారు మరియు రావిరాల క్రాస్ రోడ్ వద్ద నైట్ లో వేరే గ్రామం నుంచి వచ్చి అక్కడ ఉన్నటువంటి కొంతమందికి నైట్ ప్రమాదంలో చిక్కునే ప్రమాదం ఉందని గమనించిన వెంటనే నెల్లికుదురు ఎస్సై జెసిబి సహాయంతో వారిని రావిరాల గ్రామంలో కి తరలించినట్లు తెలిపారు రావిరాల గ్రామం జలదిగధంలో చిక్కుకున్న సందర్భంగా పరిశీలించి ప్రమాద నుంచి కాపాడుతున్నామని తెలిపారు మీరు ధైర్యంగా ఉండండి అని చెప్పారు ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలుపుతున్నట్లు తెలిపారు.



ఉప్పరపల్లి ఊర చెరువు గండి

నవతెలంగాణ-డెస్క్



కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామ ఊర చెరువుకు గండి పడినట్లు ఉప్పరపల్లి గ్రామస్తులు తెలిపారు. ఉప్పరపల్లి గ్రామంలో ఊర చెరువుపై ముదిరాజ్ సంక్షేమ సంఘం సొసైటీ సభ్యులు 400 కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు .అకాల వర్షం కురిసిఆ చెరువు గండిపడి జీవనాధారం చేపలు గండిపడి నీరు ,చాపలు వెళ్లిపోయాయి. ముదిరాజ్ సంక్షేమ సంఘ సొసైటీ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో ఎలబోయిన సారయ్య,ఎలబోయిన భద్రయ్య,అరిగే విజేందర్ ,బోనగిరి ఉప్పలయ్య,జెనిగల రాజేందర్, చాగంటి రాములు, చంద్రయ్య, వెంకన్న,ఉపెంధర్ , అనిల్ కుమార్ పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్‌లో ఐదు పునరావాస కేంద్రాలు ఏర్పాటు

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లి ఆదేశించారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని జమాండ్లపల్లి, పాకాలవాగు, రావిలాల, నెల్లికుదురు రోడ్డు, తళ్లాపూసపల్లి, ఎన్టీఆర్ స్టేడియం, బంధం చెరువులవద్ద వరద ఉధతి, పరిస్థితిని కలెక్టర్ స్వయంగా పరిచిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు, వాగులు, ప్రమాద స్థాయిలో ఉన్నందున ప్రజలు అక్కడికి విహారయాత్ర విధంగా వెళుతున్నట్లు గమనించడమైనదని అలాంటి ప్రదేశాలకు ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు వెళ్లొద్దని ఆయన కోరారు, మరిపెడ, పురుషోత్తమాయ గూడెం, మహబూబాబాద్ రోడ్డు, తొర్రూరు నెల్లికుదురు మహబూబాబాద్ రోడ్డు, మహబూబాబాద్ జమాన్లపల్లి హనుమకొండ రోడ్డు, రాళ్లవాగు, ఈదుల పూసపల్లి, పర్వతగిరి రోడ్డు బంధం చెరువు, పాశి వాగు, తదితర ప్రదేశాల, రాకపోకలను నిషేధించడం జరిగిందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ఆయన తెలిపారు. ఇప్పటికే



ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదులను వెంటవెంటనే ప్రత్యేక బందాల చేత పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వర్షాలు నేపథ్యంలో రేపు జరగబోయే ప్రజావాణి, విద్యాసంస్థలకు సెలవు ప్రకటించామని, జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని ముందస్తు ప్రణాళికలతో ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వర్షాల కారణంగా ప్రజల సౌకర్యార్థం పునరావాస కేంద్రాలు డోర్నకల్ 2, మరిపెడ 1, నెల్లికుదురు 1, కురవి 1, లలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

మండలంలో ఈదురు గాలులు.. జోరువాన భయాందోళనలో ప్రజలు

మూడు రోజులుగా ప్రజల హైరానా

నవతెలంగాణ- ఇనుగుర్తి

మండలంలో మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో చెరువులు అలుగు పారుతుండగా, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. శుక్రవారం రాత్రి మొదలుకొని శనివారం, ఆదివారం ఉదయం కురిసిన ఎడతెరిపిలేని వర్షాలకు పంటలు సైతం నీట మునిగాయి. అప్పుడప్పుడు కురుస్తున్న జడివానతో ఇనుగుర్తి మండలం లోని ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చల్లని గాలులు వీస్తుండటంతో చలి ప్రభావంతో వద్ధులు, చిన్నారులు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. మండలంలోని పలు గ్రామాల్లో వాగుల్లో వరద నీటి ఉధతి అధికమవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండల కేంద్రంలో ని గుంటి చెరువు నిండిపోయి అలుగు పారడంతో ఇనుగుర్తి నుండి లాలు తండాకు వెళ్లే రోడ్డు వంతన పై నుంచి వరద నీరు ప్రవహించటంతో వంతన ప్రమాదకరంగా మారింది. గుర్తుతెలియని వ్యక్తులు గుంటి చెరువు కట్టను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు మరమ్మత్తులు చేపట్టారు.భేటీ చెరువు నుంచి వచ్చిన నీరు దగ్గరలో ఉన్న స్టబుల్ స్టేషన్ లోకి చేరడంతో శనివారం రాత్రి కరెంటు అంతరాయం ఏర్పడింది. అయ్యాగారిపల్లి గ్రామంలోని ట్రాన్స్ఫారం తో సహా స్తంభాలు నేలమట్టమయ్యాయి.లక్ష్మీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నీట మునిగింది. రాము తండా గ్రామపంచాయతీ పరిధిలోని కమ్మరి కుంట గండి పడింది, మీట్య తండ గ్రామపంచాయతీలోని ఎల్లి



కుంటగండి పడటంతో చిన్న నాగారం లోని చెరువులోకి నీరు చేరుకొని పంట పొలాలు నీట మునిగాయి. ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు పంటలు నిలమట్టం అవడంతో, రోడ్లన్నీ శీతలం కావడం తో సంబంధిత అధికారులు దష్టిసాదించి రోడ్డు మరమ్మత్తులు మరియు రైతులకు తగు నష్టపరిహారం ప్రభుత్వం కల్పించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. – మండలంలోని ప్రజలు అంతా మోస్తారుగా కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని చిన్నారులు, పెద్దవారు సైతం చెరువు మత్తడుల కాడికి చేపల వేటకు పోవద్దు అన్నారు. నష్టపోయిన కుటుంబాలకు అధికారులు అందుబాటులో ఉంటామని తెలిపారు.రానున్న రోజుల్లో వర్షాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు అన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవ తెలంగాణ-బయ్యారం

కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు ప్రకటన చేయాలని ఆదివారం మండల కేంద్రంలో పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా జేఏసీ సభ్యులు నిరసన కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతం కాకుండ ఉద్యోగుల సేవలకు ప్రతిఫలంగా, సామాజిక భద్రత కల్పించేందుకు పెన్షన్ ఇవ్వాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్లో 2004లో పాత పెన్షన్ స్థానంలో కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చినప్పటి నుండి తెలంగాణ ప్రాంత ఉద్యోగులు పాత పెన్షన్ విదానాన్నే కొనసాగించాలని రెండు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న గత ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్ల సాధన దిశగా ఎటువంటి చొరవ చూపకపోవడంతోపాటు మరింత నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడంతో అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యోగులు అండగా నిలిచారని, 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారిని సీపీఎస్ విధానం పరిధిలోకి తీసుకువచ్చేలా %+.ఉ.వీ.నా.చీశీ%. 653 జారీ చేశారు దానికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్రం లో %+.ఉ.వీ.నా.చీశీ%. 28 ద్వారా కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానంలోని వెళ్లడం జరిగిందని, సిపిఎస్ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందే అవకాశం లేకపోవడంతో అవసాన దశలో పౌరులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తమ



సామాజిక బాధ్యతగా ప్రతి పౌరుడికి పెన్షన్ ఇవ్వాలని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను పరిగణలోకి తీసుకొని, వారి సమస్యలు పరిష్కరించి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పేర్కొన్నట్లుగా కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు కొరకు మరియు పాత పెన్షన్ పునరుద్ధరణకై అధ్యయనం చేపట్టి, విశ్రాంత ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించటముతో పాటు, ఆత్మగౌరవంతో జీవించగలిగే పరిస్థితులు నెలకొల్పేందుకురెండు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వ ఉద్యోగ ఉపధ్యాయుల డిమాండ్ అయిన కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం స్థానే పాత పెన్షన్ విధానం అమలుకు తదనుగుణంగా తగు చర్యలు చేపట్టగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు జలపాతాల పరవళ్లు...!

నవతెలంగాణ-బయ్యారం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అద్భుత జలపాతాలు ఎంతో ఆకర్షణీయంగా పరవళ్ళు తొక్కుతున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతంలో ఎంతో ఆకర్షణీయంగా ప్రకతి వడిలో నుంచి జాలువారుతున్న పరవళ్లతో ఏడు బావులు, పెద్దగుట్ట పై గల పాండవుల జలపాతం, బొల్లి జలపాతాలు ఎంతో ఆకర్షణీయంగా కనువిందు చేస్తున్నాయి. దట్టమైన అడవి ప్రాంతంలో ఎంతో ఆకర్షణీయంగా అద్భుతంగా పరవళ్ళు పారుతున్న ఏడు బావుల జలపాతాన్ని వీక్షించేందుకు యువత, ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. బయ్యారం మండలానికి సరిహద్దు చివరి ప్రాంతమైన మిర్యాలపెంట సమీపంలోగల దట్టమైన అడవి ప్రాంతంలో ఈ ఏడు బావుల జలపాతం జల సవ్వడితో పారుతున్నది. ఎత్తైన గుట్ట పై నుంచి పరవళ్ళు తొక్కుతూ బావి క్రింద బావి వరుసగా ఏడు బావులు పేర్చినట్లుగా ఈ జలపాతం ఏర్పడింది. ప్రకతి అందాలను ఆస్వాదించే ప్రకతి ప్రియులు ఈ జలపాతాన్ని వీక్షించేందుకు తీవ్ర ఆసక్తి కనబరుస్తున్నారు.

అబ్బురపరిచే అద్భుత పెద్ద గుట్ట జలపాతాలు...

చుట్టూ కొండలు ఎటు చూసిన అడవి, భూమత పచ్చని చీర కట్టినట్లుండే సోయగం అద్భుత జలపాతాలు బయ్యారం గుట్ట పై గల పాండవుల జలపాతం. కొండల పై నుంచి వంద అడుగుల ఎత్తు నుండి జారి పడే జల దార నెల తల్లిని ముద్దాడే అధ్భుత సన్నివేశం. ఈ జలపాతాన్ని వీక్షించేందుకు యువకులు, ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రకతి ప్రియులు ఈ జలపాత అద్భుత దశ్యాన్ని



ఆస్వాదించేందుకు బారులు తీరుతున్నారు.

బొల్లి జలపాతం గలగలలు....

విస్తారంగా కురుస్తున్న వర్షాలకు సరిహద్దుల్లో ఉన్న గుట్టల నుండి నీటి ధారలు జాలువారుతున్నాయి. మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న మెట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో ఈ బొల్లి జలపాతం అందరినీ ఆకర్షింప చేస్తుంది. ఈ జాలువారుతున్న నీటి ధరలను చూసేందుకు మండల ప్రాంత యువత పరుగులు తీస్తుంది. కేవలం వర్షం పడినప్పుడే నీటి ధారలు పడే ఈ ప్రాంతాన్ని బొల్లి జలపాతంగా పిలుస్తారు. ఈ ప్రాంతం అంతా ప్రకతి ప్రియులకు కనువిందు చేస్తుంది. వర్షం కురిసినప్పుడు ఎక్కువ మొత్తంగా నీటి ప్రవాహం ఏర్పడి జలపాతం గలగలలు ఎంతో ఆహ్లాదకరంగా వినిపిస్తోంది. ఈ బొల్లి జలపాతం అందరినీ ఎంతగానో ఆకర్షింప చేస్తుంది.

చెరువులకు గండ్లు

కొట్టుకుపోయిన 35 మూగజీవాలు

పాక్షికంగా ధ్వంసమైన 10 ఇండ్లు

తహసిల్దార్ కోడి చింతల రాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామాలలో రెండు రోజులపాటు కురుస్తున్న వర్షాలకు రావిరాల రాజుల కొత్తపల్లి ఆలేరు మునిగలవీడు గ్రామాలలో చెరువులకు గుండ్లు పడ్డాయని తాసిల్దార్ కోడి చింతల రాజు తెలిపారు ఆదివారం ఆయన గ్రామాలను పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శనివారం ఆదివారం కురుస్తున్న అతి భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మా పై ఉన్నంత అధికరణ ఆదేశాల మేరకు గ్రామాలకు సందర్శిస్తున్నామని అన్నారు ఆదివారం సాయంత్రం వరకు మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో రావిరాల గ్రామంలో ఆలేరు గ్రామంలో చెందిన చెరులకు గండ్లు పడ్డాయని అన్నారు మరియు రావిరాల గ్రామంలో కొన్ని మేకలు గొర్లు, బర్లు, కొట్టుకపోయినట్లుగా సమాచారం వచ్చిందని అన్నారు ఎస్సై చిర రమేష్ బాబు ఎంపీడీవో బాలరాజు మండల స్థాయి అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు తెలియజేశామని అన్నారు ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్.ఐ తిరుపతి

నవ తెలంగాణ-బయ్యారం

మండల ప్రజలు మూడు రోజుల నుండి ఏడతెరపు లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున, మరో మూడు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై తిరుపతి అన్నారు. గ్రామంలో వర్షానికి పాత ఇండ్లు మట్టి, గోడలు కూలే అవకాశం ఉన్నదని, కావున అలాంటి ఇల్లు కూలి పరిస్థితిలో ఉంటే వారు గ్రామపంచాయతీలో సంప్రదించగలరని తెలిపారు. గ్రామంలో ఇంటి నుంచి బయటికి వెళ్లినప్పుడు కరెంటు స్తంభాలను తాకరాదని, ఇట్టి వర్షానికి కరెంటు షాక్ రావడం జరుగుతుందని మరియు మీ ఇంటి వద్ద బట్టలు ఆరేసే ఇనుప తీగ పై బట్టలు ఆరవేయరాదు, ఎందుకనగా ఈ వర్షానికి కరెంట్ షాక్ వస్తుందని తెలిపారు. కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని మీ యొక్క చిన్న పిల్లలను ఇంటి నుండి బయటకు పంపించరాదని, మీయొక్క ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోగలరని తెలిపారు.

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విద్యుత్ నెల్లికుదురు సబ్ స్టేషన్ ఏఈ సింధు

మునిగిలవీడు సబ్ స్టేషన్ ఏఈ భార్గవి

నవతెలంగాణ-నెల్లికుదురు

వర్షాకాలంలో విద్యుత్తు సంబంధించిన కోళ్లను కానీ వైర్లను కానీ ముట్టుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నెల్లికుదురు మండల విద్యుత్తు ఏఈ సింధు మునిగిలవీడు ఏఈ భార్గవి ప్రజలను కోరారు ఆదివారం కురిసిన వర్షాలకు గ్రామాలను పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మునగల వీడు సబ్ స్టేషన్ పరిధిలో 11 డి టి ఆర్ లు నీళ్లలో మునిగిపోయాయని అన్నారు 11 కెవి సంబంధించిన విద్యుత్తు పోలు 15 పైకి విరిగిపోయాయని అన్నారు 33 కెవి సంబంధించిన బంజర స్టేజి వద్ద విరిగిన పోలను వెంటనే ఒక విద్యుత్ పోరును వేస్తున్నామని అన్నారు. నెల్లికుదురు ఏ ఈ సింధు మాట్లాడుతూ రత్తి రామ్ తండా గ్రామంలో 11 పోలు విరిగాయని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామంలో మూడు స్తంభాలు విరిగాయని మేచరాజ్ పల్లి గ్రామంలో ఒక డిటిఆర్ 33 కెవి 25 కెవి నీళ్లలో మునిగిపోయాయని తెలిపారు ఇంకా తెలియాల్సింది ఉందని అన్నారు మా విద్యుత్తు సంబంధించిన సిబ్బంది పరిశీలిస్తున్నట్లు తెలిపారు ఏది ఏమైనప్పటికీ రెండు రోజులపాటు అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు అవి తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు. రైతులు తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.

విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ప్రజలు ముట్టుకోరాదు.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను. పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి. కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు.గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.

.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను.ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను.వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరుతూ నట తెలిపారు

ట్రైన్ లో చిక్కుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆంధ్రప్రదేశ్ కు చెందిన మాజీ మంత్రి, ఏలూరు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వరద తాకిడి తప్పలేదు మచిలీపట్నం ట్రైన్ లో ఆయన సికింద్రాబాద్ వెళ్తుండగా మహబూబాబాద్ లో ట్రైన్ నిలిచిపోయింది తాళ్లపూస పెల్లి వద్ద ట్రాక్ తెగిపోవడంతో ఆ రైలు మానుకోటలో నిలిపివేశారు దీంతో చంద్రమోహన్ రెడ్డి వెంటనే మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఫోన్లో సంప్రదించారు దయాకర్ రావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి రైల్వే స్టేషన్ కి వచ్చి చంద్రమోహన్ రెడ్డికి తీసుకెళ్లారు రామ్మో రెండు ఇంట్లో ఫ్రెష్ అప్ అయ్యి బ్రేక్ఫాస్ట్ చేసిన చంద్రమోహన్ రెడ్డి తిరిగి అదే రైల్లో సికింద్రాబాద్ వెళ్లిపోయారు.

పాకాల వాగు ఉద్రిక్తతను పరిశీలించిన ఎమ్మెల్యే మురళినాయక్

నవతెలంగాణ-గూడూర్

మండల కేంద్రంలోని పాకాల వాగు ఉద్రిక్తతను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదివారం సాయంకాలం పరిశీలించారు అధికారులతో మాట్లాడి వరద ఉద్రిక్తత గురించి తెలుసుకున్నారు ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా మండలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువెళ్లారు ఈ సందర్శనలో ఎమ్మెల్యే వెంట తాసిల్దార్ గోలి కోమల. ఎంపీడీవో వీరస్వామి. ఎంపీ ఓ సత్యనారాయణ. నీటి పారుదల శాఖ డీఈ ఉపేందర్. ఎస్సై గిరిధర్ రెడ్డి .స్థానిక కాంగ్రెస్ నాయకులు. జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి. మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. స్థానిక జిల్లా యువజన చంటి స్వామి . స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

నవతెలంగాణ-బయ్యారం

ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ఏజెన్సీ గ్రామాలలో నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజంతా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రైతుల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రైతు కూలీల పనులకు ఆటంకం ఏర్పడింది. మండలంలోని పాకాల యేరు, అలిగేరు ఉధతంగా ప్రవహిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

